జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967

కృష్ణ | బుధవారం 2 సెప్టెంబర్ 2026 | సంపుటి : 01 | సంచిక :230 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి చతుష్పాద

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## బటన్ నొక్కడానికి రాలేదు

# పేదలకు భరోసా ఇవ్వడానికే వచ్చా



- పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి
- రెండేళ్లలో పింఛన్లకే రూ.73,500 కోట్లు, సంక్షేమానికి రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు
- ఆడబిడ్డలకు త్వరలో ఏసీ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణ సదుపాయం
- రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లు, ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయి

**అమరావతి**

నేను కేవలం పింఛన్లు ఇవ్వడానికి, బటన్ నొక్కడానికి ఇక్కడికి రాలేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పేదలకు భరోసా కల్పించి, వారిలో ధైర్యం నింపేందుకే వచ్చానని ఉద్ఘాటించారు. పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరులో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ, ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. సరిగ్గా 31 ఏళ్ల కిందట ఇదే రోజున తాను మొదటిసారి సీఎంగా బాధ్యతలు చేపట్టానని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమంపై కీలక ప్రసంగం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో పింఛన్లు అందిస్తున్నామని సీఎం తెలిపారు. గడచిన రెండేళ్లలో పెన్షన్ల కోసమే రూ.73,500 కోట్లు వెచ్చించామని వివరించారు. - మిగతా3లో



## భారత జీడీపీ వృద్ధిపై ప్రధాని మోదీ హర్షం

- రాహుల్ గాంధీకి పరోక్షంగా చురకలు
- ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రధాని మోదీ వీడియో సందేశం
- రాహుల్ గాంధీకి పరోక్ష చురకలు
- విపక్షాల అసత్య ప్రచారాలకు జీడీపీ లెక్కలే సమాధానమన్న మోదీ

## నేడు ఉత్తరాంధ్రకు

# గోదారమ్మ

- సాకారం కానున్న చిరకాల స్వప్నం
- పోలవరం ఎడమ కాలువ ద్వారా ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు
- పాయకరావుపేట దార్లపూడి వద్ద సీఎం చంద్రబాబు జలహారతి
- ఏర్పాట్లు పరిశీలించిన మంత్రులు, కూటమి ప్రజాప్రతినిధులు



**అమరావతి**

ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల నిరీక్షణ ఫలించింది. వారు ఎన్నో ఏళ్లుగా కంటున్న జల కల నెరవేరే శుభ ఘడియలు రానే వచ్చాయి. గోదారమ్మ ఉత్తరాంధ్ర నేలను ముద్దాడే చారిత్రక ఘట్టం ఆవిష్కృతం కాబోతోంది. పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లి సహా ఉత్తరాంధ్ర జిల్లాలను సస్యశ్యామలం చేసేందుకు గోదావరి జలాలు పరుగులు తీస్తున్నాయి. సెప్టెంబర్ 2న (బుధవారం) అనకాపల్లి జిల్లా పాయకరావుపేట సమీపంలోని దార్లపూడి వద్ద గోదావరి జలాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అఖండ హారతి ఇవ్వనున్నారు. క్రాస్ రెగ్యులేటర్‌ను ఆన్ చేసి జలాలను విడుదల చేస్తారు. ఈ చారిత్రక ఘట్టానికి కూటమి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. పాయకరావుపేటలో గోదావరి జలహారతి కార్యక్రమం అత్యంత వైభవంగా జరగనుంది. ఈ కార్యక్రమ ఏర్పాట్లను కూటమి ప్రజాప్రతినిధులు - మిగతా3లో



## ఎన్‌పీఎస్‌లో భారీ మార్పులు

- 5 కొత్త కేటగిరీలు.. అక్టోబర్ 1 నుంచి రూ.200 ఛార్జీ!
- ఎన్‌పీఎస్ పథకాలకు కొత్త వర్గీకరణ విధానం
- ఈక్విటీ ఆధారంగా ఐదు కేటగిరీలు
- అక్టోబర్ 1 నుంచి రూ.200 చేరిక ఛార్జీ
- రూ.50 చొప్పున నాలుగు విడతల్లో వసూలు

## స్థానిక ఎన్నికలకు

# కసరత్తు

- రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలకు 1,36,326 పోలింగ్ స్టేషన్లు
- రాష్ట్రంలో మొత్తం 13,278 గ్రామపంచాయతీలన్న ఎస్ఈసీ అనిల్‌చంద్ర పునేఠా
- పోలింగ్ స్టేషన్ల అంశంలో అభ్యంతరాలు, క్లెయిమ్‌లు తీసుకున్నామని వ్యాఖ్య




**అమరావతి**

రాష్ట్రంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లలో అధికార యంత్రాంగం కసరత్తు చేస్తున్నారు. మరోవైపు సమగ్ర ఓటర్ల నమోదు ప్రత్యేక జాబితా (సర్) ప్రక్రియ చురుగ్గా సాగుతోంది. ప్రతి పంచాయతీలో ఇంటింటా సర్వే పూర్తి చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల గుర్తింపు, పోలింగ్ కేంద్రాల జాబితా తయారీ ప్రక్రియ చేపట్టారు. ఇందులో భాగంగా కీలక పోలింగ్ కేంద్రాల జాబితా తయారీని పూర్తి చేశారు. గరిష్ఠంగా 650 మంది ఓటర్లను మించకుండా ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు పోలింగ్ స్టేషన్ల గుర్తింపు ప్రక్రియను వివిధ జిల్లాల కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో పూర్తి చేసి రాష్ట్ర ఎన్నికల సంఘానికి నివేదించారు. ఏపీలో పంచాయతీ ఎన్నికలకు 1,36,326 పోలింగ్ స్టేషన్లు గుర్తించినట్టు - మిగతా3లో

## పట్టణ పేదల సొంతింటి


# కల సాకారం



- ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్
- పీఎంఏవై-2.0 కింద పట్టణ పేదలకు ఇళ్లు
- ఒక్కో లబ్ధిదారుకు రూ.2.89 లక్షల ఆర్థిక సాయం
- తొలి విడతగా 17,912 గృహాల నిర్మాణానికి ప్రభుత్వ అనుమతి

**అమరావతి**

పేదల సొంతింటి కల సాకారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. ఆర్థిక కారణాల వల్ల నివాస స్థలాలు ఉండి ఇల్లు కట్టుకోలేని వారి ఆశలకు ఇప్పుడు రెక్కలు వచ్చాయి. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన-పట్టణ పథకం 2.0 కింద ఇళ్లు మంజూరు కానున్నాయి. దీంతో పట్టణాల్లో ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రాష్ట్ర వ్యాప్తంగా తొలి విడతగా 17,912 ఇళ్ల నిర్మాణానికి అనుమతులు మంజూరయ్యాయి. ఇందుకోసం రూ.447.80 కోట్లు విడుదల చేసేందుకు సోమవారం పరిపాలనా అనుమతులు జారీ చేసింది. ఈ ఇళ్ల నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి రూ.2.50 లక్షల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయనున్నాయి. ఇందులో కేంద్రం వాటా రూ.1.50 లక్షలు కాగా, రాష్ట్రం వాటా రూ.లక్షగా ఉంది. అదనంగా వీబీ జీరామ్‌జీ (ఉపాధి హామీ పథకం) కింద రూ.27,000, స్వచ్ఛ భారత్ మిషన్ కింద మరుగుదొడ్డి నిర్మాణానికి రూ.12,000 అదనంగా సమకూరనున్నాయి. మొత్తంగా, ఒక్కో ఇంటి - మిగతా3లో



## విద్యార్థులపై ఎఫ్ఐఆర్‌లు ఉపసంహరణ

- కఠిన చర్యలు ఉండవు : జేపీ నడ్డా
- సీజేపీ ఆధ్వర్యంలో జరిగిన నిరసనలకు సంబంధించిన కేసులపై కేంద్రం కీలక ప్రకటన
- దిల్లీలో నమోదైన అన్ని కేసులను వెనక్కి తీసుకుంటామని నడ్డా వెల్లడి

# సుప్రీంకోర్టు కీలక నిర్ణయం

- నీట్ పేపర్ లీకేజీ ఆందోళనకారులపై ఎఫ్ఐఆర్‌లు ఎత్తివేత..
- ఢిల్లీతోపాటు దేశవ్యాప్తంగా జరిగిన ఆందోళనలో పాల్గొన్నవారిపై నమోదైన ఎఫ్ఐఆర్‌లు రద్దు
- రాజ్యాంగంలోని ఆర్టికల్ 142ను ఉపయోగించి కోర్టు ఈ నిర్ణయం
- ఆందోళనల్లో పాల్గొన్న యువత, విద్యార్థులకు భారీ ఊరట
- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని బెంచ్ ఈ తీర్పు వెల్లడి



# ఆదివాసి మహిళ ఉయిక శిరీష హత్య
# హత్య చార నిందితులను కఠినంగా శిక్షించాలి

**శిరీష కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి**

**ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ నిర్వహించి నిందితులకు ఉరిశిక్ష విధించాలి**

**చింతూరు.సెప్టెంబర్1ప్రజాజ్యోతి** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కేంద్రంలో ఆదివాసి గిరిజన సంఘాలు, ఉద్యోగ సంఘాలు హైదరాబాదులోని తుక్కుగూడ కార్పొరేట్ ఆసుపత్రిలో ఏఎన్ఎం గా విధులు నిర్వహించి రెస్ట్ తీసుకుంటున్న ఆదివాసి మహిళ శిరీష హత్య అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఆదివాసి జేఏసీ ఆదివాసీ గిరిజన సంఘం ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.సోమవారం నాడు చింతూరు కేంద్రంలో ఆదివాసి జేఏసీ గిరిజన సంఘం ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కేంద్రం హైదరాబాద్లో మహిళలకు రక్షణ కరువైందని మారుమూల ప్రాంతాల నుండి ఉపాధి కొరకు కుటుంబ పోసన కోసమై నగరానికి వెళ్తే పని ప్రదేశంలో వేధింపులు మరియు హత్యలు హత్యాచారాలు జరగడం చాలా దుర్మార్గం అని శిరీష పై అత్యాచార ఘటనపై నిందితులను ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కఠినంగా శిక్షించాలని మరియు మహిళలపై జరిగే ఘటనలపై శిక్షలు కఠిన తరం చేయాలని అన్నారు, ఈ ఘటన కేవలం ఒక ఆదివాసి మహిళపై కాదని సమాజంలోని మహిళలపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని ఈ విషయంపై ప్రభుత్వం కఠినంగా స్పందించాలని కుటుంబానికి 20 లక్షల నష్టపరిహారాన్ని అందించి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు ఇలాంటి ఘటనపై



సమాజంలో అందరూ కఠినంగా వ్యవహరించాలని సమాజంలో మద్యం మరియు డ్రగ్స్ విషయంపై కఠినంగా వ్యవహరించి బయట ప్రదేశంలో ఉన్న మహిళలకు రక్షణ కల్పించాలని అన్నారు హైదరాబాదులోని ప్రైమ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం సిబ్బందికి రక్షణ కల్పించే దాంట్లో నిర్లక్ష్యం ఫలితంగానే ఈ ఘటన జరిగిందని పని ప్రదేశంలో విశ్రాంతి గదులను ఏర్పాటు చేసి వారికి రక్షణ కల్పించాలని ఆ రకంగా చేయకపోవడం వల్లనే నిండు ప్రాణాలు బలి కావలసి వచ్చిందని తక్షణమే ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి ఈ ఘటనలో ఆసుపత్రి యాజమాన్యాన్ని కూడా నిందితులుగా చేర్చాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలోఆదివాసీ గిరిజన సంఘం నాయకులు సీసం సురేష్, ఆదివాసీ జేఏసీ నాయకులు జల్లి నరేష్, ఉద్యోగ సంఘాల నాయకులు పండా కృష్ణయ్య, తిమ్మ సాయి,తొడం దేశయ్య,మడివి రాధా,బొగ్గా ముత్తయ్య మొట్టుమ్ రాజయ్య, పొడియం రామకృష్ణ, మడివి రాజు, కారం. సాయి మడకం రమేష్ బంధం రాములమ్మ కాకా, రాజమ్మ, తదితరులు పాల్గొన్నారు

# ప్రజారవాణా పడకేసింది!..

**పేదలజేబుకు తూట్లుపడుతున్నాయి!..**

**సి.పి.ఎం,పార్టీ!..**

**వి ఆర్ పురం,సెప్టెంబర్1(ప్రజాజ్యోతి ప్రతినిధి)**మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన వి.ఆర్.పురం మండలంలో ఆర్టీసీ బస్సు సౌకర్యంలేక గ్రామీణప్రజలు అల్లాడి పోతున్నారని, రవాణా వ్యవస్థ పూర్తిగా దెబ్బతినడంతో నిత్యం ప్రైవేటు వాహనదారుల చేతిలో సామాన్యులు నిలువుదోపిడీకి గురవుతున్నారని,ఈ దుస్థితిపై మండిపడిన సి.పి.ఎం,పార్టీ, నాయకులు ప్రభుత్వం వెంటనే స్పందించి మండలంలోని అన్ని గ్రామాలకు బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. మంగళవారం, రేఖపల్లిలోని 'బొప్పన్ భీమయ్య' కార్యాలయంలో సి.పి.ఎం,పార్టీ, మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ముఖ్యనాయకుల సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సున్నం రాజులు మాట్లాడారు. మండలంలో రవాణా కొరత పేదలకు శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.?ప్రైవేటు దోపిడీ పేదలపై



ఆర్థిక భారం సగం బాటలోనే బస్సులు: రాజమండ్రి,భద్రాచలం నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులు రేకపల్లి వరకే వచ్చి వెనుతిరుగుతున్నాయి. రేఖపల్లి నుంచి చింతూరువైపు ఉన్న సుమారు 40 గ్రామాలకు సరైన రవాణా లేకపోవడంతో వేలాది మంది ఇబ్బందులు పడుతున్నారు.?రూ100 దాటుతున్న ఛార్జీలని అన్నారు.మారుమూల గ్రామాల ప్రజలు రేఖపల్లి చేరుకోవడానికే ప్రైవేటు వాహనాల్లో రూ.100వరకు తగలేయాల్సివస్తోంది. అక్కడి నుంచి రాజమండ్రి లేదా భద్రాచలం వెళ్లాలంటే కూలీలు, పేదల జేబులు ఖాళీ అవుతున్నాయి. సరైన సమయానికి బస్సులు లేక నిత్యం పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, ఆసుపత్రులకు వెళ్లే వృద్ధులు, కూలీలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ?"ప్రజల ప్రయాణ హక్కును కాలరాయడం దారుణం. బస్సులు లేకపోవడం వల్ల పేదలపై మోయలేని ఆర్థిక భారం పడుతోంది. ప్రభుత్వం ఇకనైనా నిద్రమత్తు వీడి రేఖపల్లి కేంద్రంగా అన్ని గ్రామాలకు అనుకూల వేళల్లో బస్సు సర్వీసులను తక్షణమే ప్రారంభించాలి. సున్నం రాజులు, సి.పి.ఎం,పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు విద్యార్థులు, ఉద్యోగులు,రైతుల ప్రయాణఅవసరాలనుదృష్టిలో ఉంచుకుని, ఆర్టీసీ సర్వీసులను పెంచాలని సి.పి.ఎం,పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈసమావేశంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు పంకు సత్తి బాబు,సుందరయ్య, నాయకులు పూనం ప్రదీప్ కుమార్, గుండెపూడి లక్ష్మణరావు,కమ్మచిచ్చు సత్యనారాయణ ఆత్మకూర్ కాంతారావు నెటిబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

# గొల్లగుప్పలో విషాదం.. 28 మంది చిన్నారులకు అస్వస్థత







**మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలింపు.. ఓ చిన్నారి మృతి**

**ఎటపాక, సెప్టెంబరు 1 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా ఎటపాక మండలం గొల్లగుప్ప గ్రామంలో మంగళవారం సాయంత్రం విషాద ఘటన చోటుచేసుకుంది. మలేరియా నివారణలో భాగంగా ముందస్తు జాగ్రత్త చర్యల్లో ఇచ్చిన క్లోరోఫిన్ టాబ్లెట్లు వేసుకున్న అనంతరం పలువురు చిన్నారులు అస్వస్థతకు గురైనట్లు సమాచారం. ఈ ఘటనలో మొత్తం 28 మంది చిన్నారులు అనారోగ్యానికి గురైనట్లు తెలుస్తోంది. అస్వస్థతకు గురైన చిన్నారులను మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇప్పటివరకు పలువురు చిన్నారులు ఆసుపత్రికి చేరుకోగా, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది అప్రమత్తమై వారికి చికిత్స అందిస్తున్నారు. పరిస్థితిని పర్యవేక్షించేందుకు సీనియర్ వైద్యులు కూడా అందుబాటులో ఉన్నట్లు సమాచారం. 'టాబ్లెట్లు వికటించడంతోనే నా కూతురు మృతి చెందింది' ఈ ఘటనలో తన కుమార్తె మృతి చెందడంతో మడివి జమున తండ్రి తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్లోరోఫిన్ టాబ్లెట్లు వేసుకున్న అనంతరం తన కుమార్తె అస్వస్థతకు గురై మృతి చెందిందని ఆయన వాపోతున్నట్లు తెలిసింది. అయితే చిన్నారి మృతికి క్లోరోఫిన్ టాబ్లెట్ల దుష్ప్రభావమా, లేక ఇతర కారణాలా అనేది వైద్యపరమైన పరీక్షలు, అధికారిక నివేదిక ద్వారా నిర్ధారణ కావాల్సి ఉంది. కారణాలపై అధికారుల దృష్టి మరోవైపు, ఒకేసారి పలువురు చిన్నారులు అస్వస్థతకు గురికావడంతో మందుల ప్రభావమా? ఆహార కలుషితంతో ఫుడ్ పాయిజనింగ్ జరిగిందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అస్వస్థతకు అసలు కారణం ఏమిటన్నది వైద్య పరీక్షల అనంతరం స్పష్టమయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చిన్నారులకు వైద్యులు చికిత్స అందిస్తూ, వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఘటనపై సంబంధిత అధికారులు పూర్తి వివరాలు సేకరిస్తున్నారు.

# మహానేత వైఎస్సార్ 17వ వర్ధంతి సందర్భంగా
# వెలిగల్లు నీటితో విగ్రహాలకు అభిషేకం చేయాలి

**రామాపురం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**రామాపురం, సెప్టెంబర్ 1 ప్రజా జ్యోతి** మహానేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి 17వ వర్ధంతి సందర్భంగా రాయచోటి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఘనంగా నివాళులు అర్పించాలని రామాపురం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. రాయచోటి నియోజకవర్గానికి జీవనాడిగా నిలిచిన వెలిగల్లు ప్రాజెక్టు నీటితో మహానేత వైఎస్సార్ విగ్రహాలకు అభిషేకం నిర్వహించాలని కోరారు.రాయచోటి మాజీ శాసనసభ్యులు గడికోట శ్రీకాంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కుటుంబ సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహానేతకు ఘన నివాళులు అర్పించాలని రామాపురం మండల జడ్పీటీసీ మాసన వెంకటరమణ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యూత్ వింగ్ జనరల్ సెక్రటరీ సూరం వెంకట సుబ్బారెడ్డి, వైస్ ఎంపీపీ రవిశంకర్ రెడ్డి, సేవాదళ్ అధ్యక్షుడు కనపర్తి చెన్నారెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గ ప్రజల గుండెల్లో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. కరువు ప్రాంతంగా పేరొందిన రాయచోటి ప్రాంతానికి నీటిని అందించి రైతుల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత వైఎస్సార్‌కే దక్కుతుందని అన్నారు. రాయచోటి నియోజకవర్గానికి గుండెకాయలాంటి వెలిగల్లు ప్రాజెక్టు నిర్మాణం ద్వారా ఈ ప్రాంతానికి సాగునీరు, తాగునీరు అందించేందుకు మహానేత విశేష కృషి చేశారని తెలిపారు. వేలాది



ఎకరాలకు సాగునీరు అందేలా చేసి రైతాంగానికి అండగా నిలిచిన రైతు బాంధవుడు వైఎస్సార్ అని కొనియాడారు.రాయచోటి ప్రాంత అభివృద్ధికి వైఎస్సార్ చేసిన సేవలు ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతాయని పేర్కొన్నారు. ఆయన 17వ వర్ధంతి సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి, వెలిగల్లు ప్రాజెక్టు నీటితో అభిషేకాలు నిర్వహించి ఘన నివాళులు అర్పించాలని కోరారు."రైతు బాంధవుడు వైఎస్సార్ పేదల గుండెల్లో చిరస్థాయి" అనే స్ఫూర్తితో మహానేత ఆశయాలను కొనసాగిద్దామని పిలుపునిచ్చారు.

## పంట నమోదు చేసుకోండి
## ఏడిఏ కృష్ణ మూర్తి



**దువ్వూరు,సెప్టెంబర్ 01(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని మీర్జా ఖాన్ పల్లె గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం మైదుకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణమూర్తి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో సాగుచేసిన పంటలు అన్నిటిని పంట నమోదు చేసుకోవాలని.పంటల బీమా మరియు పంట నష్టపరిహారము ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో మద్దతు ధరతో పంటల కొనుగోలు వర్తించాలంటే తప్పకుండా పంట నమోదు చేసుకొని ఉండాలని రైతులకు తెలియజేశారు.11 అంకెల విశిష్ట సంఖ్య అనగా ఫార్మర్ ఐడి ప్రతి రైతు కలిగి ఉండాలని అన్ని సంక్షేమ కార్యక్రమాలకు మరియు యూరియా డిఎపి అప్ ద్వారా ఇవ్వడానికి ఈ సంఖ్య తప్పనిసరి అని తెలియజేశారు.మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఎలినో పరిస్థితి వల్ల వర్షాభావం సెప్టెంబర్ మాసంలో కూడా లోటు వర్షపాతం నమోదయ అవకాశం ఉందని కావున పరిస్థితులు అంచనా వేసి వాతావరణం అనుకూల పంటల ప్రణాళిక చేసుకొని తక్కువ నీటి అవసరమైన మినుము,జొన్న,పెసర,కంది పంటలు సాగు చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు మిరియం మరియు రైతులు పాల్గొన్నారు.

## ఎమ్టిఎస్ ఉపాధ్యాయుడి పదవి
## విరమణ సన్మానం:



**ప్యాపిలి సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి )న్యూస్** ప్యాపలి మండలం జలదుర్గం ప్రాథమిక పాఠశాలలో ఎమ్టిఎస్ ఉపాధ్యాయులుగా పనిచేసిన రామమోహన్ బాబు పదవి విరమణ కార్యక్రమం పాఠశాల అనంతరం జలదుర్గం, హుస్సేనాపురం ఉపాధ్యాయులు కాంప్లెక్స్ ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రేణుక ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా చంద్రపల్లె పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ లతీఫ్ మాట్లాడుతూ 1998 డిఎస్సి లో క్వాలిఫై అయినప్పటికీ ఉద్యోగం రాక విద్యావాలంటీర్ గా దాదాపు 12 సంవత్సరాలు జలదుర్గం ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో పనిచేశారని.గత ప్రభుత్వం డిఎస్సి 1998 వారిని ఎమ్టిఎస్ ఉపాధ్యాయులుగా నియమించడంతో మరలా దాదాపు మూడు సంవత్సరాల పాటు ఎమ్టిఎస్ ఉపాధ్యాయులుగా పనిచేసి ఆగస్టు 31 న రిటైర్ అయ్యారని. తన సర్వీస్ అంతా జలదుర్గంలోనే చేశారని అంకిత భావంతో పనిచేసి మంచి పేరు సంపాదించుకున్నారని అన్నారు.అనంతరం కాంప్లెక్స్ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

## మృతుడి కుటుంబానికి అండగా
## ఉపాధి హామీ సిబ్బంది



**ప్యాపిలి సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి )న్యూస్** మండల పరిధిలోని హెచ్ఆర్.పల్లె గ్రామానికి చెందిన ఉపాధి హామీ సీనియర్ మేటి కంబగిరి రెండు నెలల క్రితం గుండెపోటుతో హఠాన్మరణం చెందడంతో ఉపాధి హామీ ఏపిఓ రవీంద్ర,టిఏలు కొండా రెడ్డి, రాంభూపాల్ రెడ్డి లతో పాటు ఫీల్డ్ అసిస్టెంట్లు 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుడి కుటుంబానికి సోమవారం అందజేశారు. భవిష్యత్తులో కూడా ఆ కుటుంబానికి తాము అండగా ఉంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

## రద్దుకై ఛలో విజయవాడ..యూటీఎఫ్



**ప్రజాజ్యోతి న్యూస్ :ప్యాపి సెప్టెంబర్ 01** రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సెప్టెంబర్ 3 వ తేదీన రద్దు కొరకు ఛలో విజయవాడ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతూ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి అబ్దుల్ లతీఫ్ మంగళవారం సాయంత్రం పాఠశాల అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హుస్సేనాపురం ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. సంవత్సరాల తరబడి ఉపాధ్యాయులుగా పనిచేసి ఎంతో మంది విద్యార్థులను ఉపాధ్యాయులు గాను,డాక్టర్స్ గాను,లాయర్స్ గాను,పోలీసులుగాను తీర్చిదిద్దామని..కానీ ఇప్పుడు ుజు పాస్ ఐతేనే ఉపాధ్యాయులనీ అనడం ఎంతవరకు సమంజసం అని ఆయన అన్నారు.తమిళనాడు ప్రభుత్వం ఇన్సర్వీస్ ఉపాధ్యాయులకు నుండి మినహాయింపు ఇస్తూ అసెంబ్లీ లో తీర్మానం చేసినట్లు ఇక్కడి ప్రభుత్వం కూడా చేయాలని.కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకుని వచ్చి చట్టాన్ని సవరించి రద్దు చేసే అవకాశం ఉన్నా ప్రభుత్వం స్పందించకుండా అందరూ పాస్ అయ్యేలా బాధ్యత తీసుకుంటాం అని కల్లబొల్లి మాటలు చెప్తున్నారని..అందుకే యూటీ ఎఫ్గా రద్దు కొరకు ఈ చలో విజయవాడ కార్యక్రమం నిర్వచేస్తున్నందున అందరూ తరలి రావాలని ఆయన అన్నారు.అనంతరం ఛలో విజయవాడ పోస్టర్ ను విడుదల చేశారు కార్యక్రమంలో యూ టీఎఫ్ నాయకులు సర్వజ్ఞ మూర్తి,గోపాల్,దివాకర్, కంబగిరి రాముడు, శ్రీకాంత్,మోహన్ రెడ్డి,చార్లెస్,మహేంద్ర, సంధ్యారాణి, జయలక్ష్మి, రుక్సాన, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకుల అరెస్టులు అప్రజాస్వామికం

-మొదటిపేజీ తరువాయి


నిర్బంధంలో ఉంచడం అత్యంత శోచనీయమని అన్నారు. కేవలం బాధితులను పరామర్శించడానికి వెళ్లినందుకే బీజేపీ నాయకులను గృహ నిర్బంధంలో ఉంచాలా? వారిని ప్రజలను కలవకుండా అడ్డుకుంటున్నారా? అని ప్రశ్నించారు. ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా, ప్రశ్నలు అడిగిన వారినే అరెస్టు చేస్తున్నారు, ప్రజల సమస్యలను పరిష్కరించాల్సింది పోయి, ప్రతిపక్షాల గొంతును అణచివేయడానికి పోలీసులను వాడుకుంటున్నారని మండిపడ్డారు. నల్గొండలో బీజేపీ జిల్లా అధ్యక్షుడి నివాసంపై దాడి జరిగినప్పుడు, బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై జరిగిన దాడిలో యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నప్పుడు, బాధ్యులపై చర్యలు ఎందుకు తీసుకోలేదని కిషన్ రెడ్డి అన్నారు. బాధితులను పరామర్శించడానికి వెళ్లిన బీజేపీ నాయకులను అరెస్టు చేస్తూ, దాడులు చేసిన వారిని స్వేచ్ఛగా వదిలేయడం ఏం న్యాయమని విమర్శించారు.



తెలంగాణ ప్రజలు రాజకీయంగా చైతన్యవంతులు. దాడులు ఎవరు చేశారో, బాధితులు ఎవరో, అధికారాన్ని ఎవరు దుర్వినియోగం చేస్తున్నారో వారికి బాగా తెలుసని, తెలంగాణ తన చరిత్రలో ఎన్నో ప్రజా ఉద్యమాలకు సాక్ష్యంగా నిలిచిందని పేర్కొన్నారు. ఎల్లప్పుడూ ప్రజల హక్కుల కోసం నిలబడిన ఈ గడ్డపై అక్రమ అరెస్టుల ద్వారా ప్రశ్నించే గొంతులను అణచివేయలేరని తెలిపారు. బీజేపీ నాయకులను ఎన్నిసార్లు అరెస్టు చేసినా, నిర్బంధంలో ఉంచినా, ప్రజల కోసం మా పోరాటం ఆగదని, ప్రజలకు సంబంధించిన సమస్యలను లేవనెత్తడం, అన్యాయాన్ని బహిర్గతం చేయడం, బాధితులకు అండగా నిలబడటం తమ బాధ్యత అని అన్నారు. పోలీసులను ఉపయోగించి ప్రతిపక్షాల గొంతు నొక్కేయగలమని ప్రభుత్వం భావిస్తే, అది తీవ్రంగా పొరబడుతున్నట్లే. అధికారం ఎప్పటికీ శాశ్వతం కాదు. ప్రజాస్వామ్యంలో అంతిమ నిర్ణయాధికారులు ప్రజలే. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి, ప్రజల హక్కులను కాపాడటానికి, బాధితులకు అండగా నిలబడటానికి బీజేపీ తన పోరాటాన్ని కొనసాగిస్తుందని, ఎంతటి నిర్బంధం లేదా అణచివేత కూడా ప్రజల కోసం మా పోరాటాన్ని ఆపలేవు అంటూ కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.

# గత ఎన్నికల్లో పోలైన ఓట్ల కంటే
# ఇప్పుడు తొలగించినవే ఎక్కువ!

రాష్ట్రంలో చేపట్టిన ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా రూపొందించిన ఓటర్ల తొలగింపు జాబితాలోని గణాంకాలను నియోజకవర్గాల వారీగా పరిశీలిస్తే ఆసక్తికరమైన విషయాలు వెల్లడవుతున్నాయి. హైదరాబాద్ మహానగర పరిధిలో ప్రధానంగా మలక్‌పేట, యాకుత్‌పురా నియోజకవర్గాల్లో తొలగింపునకు గుర్తించిన (అనర్హులుగా భావించిన) వ్యక్తుల సంఖ్య 2023 అసెంబ్లీ ఎన్నికల్లో వాస్తవంగా నమోదైన ఓట్ల సంఖ్య కంటే ఎక్కువగా ఉంది. గ్రేటర్ పరిధిలోని 15 నియోజకవర్గాల్లో చివరి అసెంబ్లీ ఎన్నికల సమయంలో 21,72,111 ఓట్లు పోల్ కాగా, ముసాయిదా తొలగింపు జాబితాలో 19,41,444 మంది వ్యక్తుల పేర్లను చేర్చారు.



**మలక్‌పేటలో ఇదీ పరిస్థితి**

2026 జూన్ నాటికి మలక్ పేటలో మొత్తం 3,30,191 మంది ఓటర్లు ఉన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 1,31,354 ఓట్లు, 2024 లోక్‌సభ ఎన్నికల్లో 1,35,807 ఓట్లు నమోదైనప్పటికీ ఎన్నికల సంఘం ఇప్పుడు ఈ నియోజకవర్గానికి సంబంధించి ఏకంగా 1,47,799 పేర్లను తొలగింపు జాబితాలో చేర్చింది. అంటే సుమారు 44.76 శాతం మంది ఓటర్ల పేర్లు ఈ కేటగిరీలోకి చేరాయి.

యాకుత్?పురాలో గమనిస్తే : 3,74,948 మంది నమోదిత ఓటర్లు ఉన్న యాకుత్‌పురా నియోజకవర్గంలో కూడా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. అక్కడ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 1,39,990 ఓట్లు, పార్లమెంట్ శాసన నియోజకవర్గ ఎన్నికల్లో 1,56,341 ఓట్లు పోలైనప్పటికీ 1,54,982 మంది ఓటర్ల పేర్లను తొలగింపు జాబితాలో చేర్చారు. ఈ రెండు నియోజకవర్గాల్లోనూ ప్రతి పది మంది ఓటర్లలో నలుగురి కంటే ఎక్కువ మంది పేర్లు తొలగింపు జాబితాలో ఉండటం గమనార్హం.

ఓటింగ్ శాతంపై ప్రభావం చూపొచ్చు : గత ఎన్నికల్లో పోలైన ఓట్ల సంఖ్య కంటే అధికంగా ఆయా నియోజకవర్గాల్లో అందుబాటులో లేనివారు, వేరే ప్రాంతాల్లో నివాసం ఉంటున్నవారు, మరణించిన లేదా ఆచూకీ లేని ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లయితే, ఇది గత ఎన్నికల్లో నమోదైన ఓటర్ల సంఖ్యతో పోల్చితే ఓటింగ్ శాతంపై ప్రభావం చూపే అవకాశం ఉంది. సాధారణంగా తక్కువ ఓటింగ్ శాతం నమోదయ్యే హైదరాబాద్ నియోజకవర్గాల్లోనే సర్? ద్వారా ఇలా పెద్ద సంఖ్యలో ఓటర్ల పేర్లను తొలగింపులు కనిపిస్తున్నాయి. 2023లో తక్కువ పోలింగ్ నమోదైన నియోజకవర్గాల జాబితాలో మలక్‌పేట్, యాకుత్‌పురా కూడా ఉన్నాయి.

**పేర్లు తొలగిపోయినట్లు తేల్చడం సరికాదు**

తొలగింపు ముసాయిదా జాబితాను సిద్ధం చేసేందుకు పోలింగ్ బూత్ స్థాయి అధికారులు(బీఎల్వోలు) గైర్హాజరైన, నివాసం మార్చుకున్న లేదా మరణించిన ఓటర్లకు సంబంధించిన వాదనలు, అభ్యంతరాలను సేకరించడానికి ఇంటింటికీ వెళ్లి పరిశీలన చేస్తున్నారు. అదే సమయంలో అధికారిక నోటీసులను కూడా జారీ చేస్తున్నారు. తొలగింపు ముసాయిదా జాబితాలో ఉన్న ప్రతి ఒక్కరినీ తుది ఓటర్ల జాబితా నుంచి శాశ్వతంగా తొలగిపోయినట్లు ఇప్పుడే తేల్చడం తొందరపాటు అవుతుందని రాజకీయ నాయకులు వాదిస్తున్నారు. అయితే మలక్‌పేట్, యాకుత్‌పురాలో గత రెండు ఎన్నికల్లో పోలైన ఓట్ల కంటే తొలగింపు జాబితాలోని పేర్ల సంఖ్య ఎక్కువగా ఉండటం తీవ్రంగా పరిశీలించాల్సిన విషయమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెబుతున్నారు.

# వైసీపీ తెలంగాణ నేతగా కోమటిరెడ్డి?

వైసీపీ పార్టీ ఎన్ఆర్ఐ టీమ్ ప్రతినిధులు నిర్వహించిన ప్రత్యక్ష ట్విట్టర్ స్పేస్ లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలు పూర్తిగా పక్కదారి పడుతున్నాయని, ఈ తరుణంలో మార్పు దిశగా బలమైన అడుగులు వేయాల్సిన అవసరం వచ్చిందని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణలో ప్రజలకు మేలు చేసే ఒక బలమైన రాజకీయ వేదికను పునర్నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నానని, అందుకే గత కొన్ని నెలలుగా ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను నిర్భయంగా ఖండిస్తున్నానని రాజగోపాల్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజా సంక్షేమ పంథానే తనకు ఆదర్శమని ఈ వేదికగా రాజగోపాల్ రెడ్డి చెప్పుకొచ్చారు. ప్రస్తుతం తెలంగాణలో సంక్షేమ వ్యవస్థలు దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన, విద్యా రంగానికి ఎంతో కీలకమైన ఫీ రీయింబర్స్‌మెంట్ బకాయిలను కూడా ప్రభుత్వం చెల్లించలేని దయనీయమైన పరిస్థితి నెలకొందని విమర్శించారు. రాజకీయాన్ని కేవలం వ్యాపారంగా మార్చుకుని, పైసలు సంపాదించడమే ధ్యేయంగా వచ్చిన వాళ్లు రాజకీయాల్లో శాశ్వతంగా నిలబడలేరని చెప్పుకొచ్చారు. ఒకప్పుడు నగరాలకే పరిమితమైన అవినీతి, నేడు గ్రామీణ స్థాయి వరకు పాకిందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు బంధు లాంటి పథకాల ద్వారా ప్రభుత్వం ఒక చేతితో రైతులకు ఆర్థిక సాయం అందిస్తున్నట్లు నటిస్తూనే, మరో చేతితో గల్లీ గల్లీలో ఉన్న బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు పెంచి ఆ డబ్బును ప్రజల నుంచి దారుణంగా గుంజుకుంటోందని ఆరోపించారు. ప్రభుత్వ విధానాలు ప్రజలకు సంక్షేమం అందించడానికి బదులు తీవ్ర నష్టాన్ని చేకూరుస్తున్నాయని మండిపడ్డారు. గత వైఎస్సార్ స్వర్ణయుగాన్ని మళ్లీ ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా త్వరలోనే ఒక సంచలనాత్మక నిర్ణయంతో కూడిన ప్రజా రాజకీయ కార్యాచరణను ప్రకటిస్తానని స్పష్టం చేశారు. రాజశేఖర్ రెడ్డి ఆశయాల సాధన కోసం తెలంగాణ గడ్డపై వైఎస్ఆర్‌సీపీని తిరిగి బలోపేతం చేసి, రాష్ట్ర రాజకీయ చిత్రపటంలో కచ్చితంగా విప్లవాత్మకమైన మార్పు తీసుకువస్తానని చెప్పారు. అంటే వైఎస్ఆర్‌సీపీని ఆయన తెలంగాణలో ప్రారంభించి దానికి నాయకత్వం వహించే



దిశగా ఆలోచిస్తున్నారని అనుకోవచ్చు. రాజగోపాల్ రెడ్డి రాజకీయ ప్రయాణాన్ని పరిశీలిస్తే.. ఆయన నిత్యం ఒక సొంత ఇమేజ్, అగ్రెసివ్ మార్క్ రాజకీయం కోరుకునే నాయకుడు. గతంలో కాంగ్రెస్ నుంచి బీజేపీలోకి, మళ్లీ అక్కడ నుంచి కాంగ్రెస్‌లోకి రావడం వెనుక ఆయన ఆశించిన రాజకీయ ప్రాధాన్యతే ముఖ్యం. ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రివర్గ విస్తరణ నిరంతరం ఆలస్యం కావడం, తనకు మంత్రి పదవి దక్కకపోవడం పట్ల ఆయన వర్గం తీవ్ర తీవ్ర అసంతృప్తితో ఉంది.

ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి నాయకత్వానికి పోటీగా లేదా తన ఉనికిని చాటుకునేందుకు వైఎస్సార్ భావజాలాన్ని ప్లాట్‌ఫారమ్‌గా ఎంచుకోవడం ఆయన వ్యూహంలో భాగంగా కనిపిస్తోంది. వైఎస్సార్ పేరు తెలంగాణలో ఇప్పటికీ కొంతమంది ఓటర్లలో సానుభూతిని నింపగలదని ఆయన భావిస్తున్నారు. తెలంగాణలో ఇప్పటికీ ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, రంగారెడ్డి జిల్లాల్లో వైఎస్సార్‌పై ఉన్న అభిమానం అంతరించిపోలేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లలో అసంతృప్తిగా ఉన్న ద్వితీయ శ్రేణి నేతలను, పాత వైఎస్సార్‌సీపీ క్యాడర్‌ను ఒక తాటిపైకి తెచ్చి సొంత సైన్యాన్ని నిర్మించుకోవడానికి రాజగోపాల్ రెడ్డికి ఇది ఉపయోగపడవచ్చు. ఏ నిర్ణయమైనా ధైర్యంగా తీసుకునే ఫైటింగ్ నెచర్ రాజగోపాల్ రెడ్డి సొంతం. సొంతంగా నిర్ణయాలు తీసుకోవడానికి వెనుకాడని ఆయన నైజం.. తెలంగాణలో ఒక ప్రాంతీయ ప్రత్యామ్నాయాన్ని నిర్మించడానికి కావాల్సిన ఆర్థిక, రాజకీయ సత్తాను ఇస్తుంది. ఏపీకి చెందిన వైఎస్సార్‌సీపీ జెండాతో తెలంగాణలో రాజకీయం చేయడం ఎంత ప్రమాదకరమో షర్మిల అనుభవాలు నిరూపించాయి. ఏపీ కేంద్రీకృత పార్టీగా ముద్రపడిన వైఎస్సార్‌సీపీని తెలంగాణలో రీ-ఓపెన్ చేస్తే, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు ఆయనపై ఆంధ్రా పార్టీ అనే బలమైన తెలంగాణ సెంటిమెంట్ దాడిని విసిరే అవకాశం ఉంది. ప్రస్తుతానికి రాజగోపాల్ రెడ్డి వేస్తున్న అడుగులు కాంగ్రెస్ అధిష్ఠానంపై ఒత్తిడి పెంచే వ్యూహంలో భాగమని కొందరు విశ్లేషిస్తున్నారు. ఒకవేళ కాంగ్రెస్ కేబినెట్ పదవి ఇవ్వకపోతే, ఆయన కాంగ్రెస్‌ను వీడి సొంత దారి చూసుకోవడం ఖాయం. కానీ నేరుగా వైఎస్సార్‌సీపీ జెండా పట్టుకుంటారా లేక వైఎస్సార్ పేరుతో కొత్త రాజకీయ వేదికను ఏర్పాటు చేసి వైఎస్సార్‌సీపీ మద్దతు తీసుకుంటారా అనేది వేచి చూడాలి. తెలంగాణ రాజకీయాల్లో వాక్యూమ్ ఉందనే భావనలో రాజగోపాల్ రెడ్డి ఉన్నారు. వైఎస్సార్‌సీపీ ని తెలంగాణలో పునరుద్ధరించడం అత్యంత సాహసోపేతమైన అడుగు. ఈ రిస్క్ చేసి ఆయన తెలంగాణలో కొత్త రాజకీయ సమీకరణాలకు తెరతీస్తారా లేదా మంత్రివర్గ విస్తరణ వరకు వేచి చూస్తారా అన్నదే రాబోయే రోజుల్లో తేలనుంది.

## పాఠశాలను తనిఖీ చేసిన - డిప్యూటీ ఈవో శివప్రసాద్



**దువ్వూరు,సెప్టెంబర్ 01(ప్రజా జ్యోతి)** దువ్వూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ప్రొద్దుటూరు డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ శివప్రసాద్ మంగళవారం సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన పాఠశాలలోని అన్ని తరగతి గదులను స్వయంగా పరిశీలించి, బోధనాభ్యసన ప్రక్రియను సమీక్షించారు. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి, పబ్లిక్ పరీక్షల్లో ఉన్నత ఫలితాలు సాధించడానికి అవసరమైన విలువైన సలహాలు, సూచనలు మరియు మెలకువలను అందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ఎంఈఓ-1,2 రమణయ్య, భాస్కర్ పాల్గొని పాఠశాల పరిస్థితులను పర్యవేక్షించారు.

## జాహ్నవి మృతికి కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలి..ఐద్వా మండల కమిటీ డిమాండ్:




**కూనవరం, సెప్టెంబర్,1: ప్రజా జ్యోతి** ఇటీవల కూనవరం మండలంలో పల్లూరు గ్రామానికి చెందిన విద్యార్థిని జాహ్నవి మృతికి ఆశ్రమ పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమని, బాధ్యులైన ప్రిన్సిపాల్‌పై తక్షణమే కఠిన చర్యలు తీసుకుని జాహ్నవి కుటుంబానికి న్యాయం చేయాలని ఐద్వా కూనవరం మండల కమిటీ డిమాండ్ చేసింది. స్థానిక మార్త శ్రీ రామ్మూర్తి భవన్‌లో బర్ల స్వరూప అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఐద్వా నాయకురాలు మడకం. నాగమణి మాట్లాడుతు. ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం వల్లే జాహ్నవి మరణించిందని ఆరోపించారు. జాహ్నవి మృతికి కారణమైన ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలనీ, బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే పరిహారం అందించి, అన్ని విధాలా ఆదుకోవాలనీ ఆమె డిమాండ్ చేశారు. మండలంలోని ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల భద్రత, ఆరోగ్యం మరియు మౌలిక వసతులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి గుండం బుచ్చమ్మ, కమిటీ సభ్యులు బొజ్జ సుధారాణి, మడకం లక్ష్మి, మడకం కుమారి, బొగ్గ సుబ్బమ్మ మరియు మాజీ సర్పంచ్ బొగ్గ వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు..

## హస్తంలో హై టెన్షన్!

-మొదటిపేజీ తరువాయి

చిక్కుముడులను, గందరగోళాన్ని, వారిలో ఉన్న మనస్పర్ధలను తొలగించేందుకే అధిష్టానం ఆదేశాలు జారీ చేశారని ఓ సీనియర్ కాంగ్రెస్ నేత వెల్లడించారు, ఎంతోకాలంగా మంత్రివర్గ విస్తరణ చేయాలని జాతీయ స్థాయి నాయకత్వం యోచిస్తుంది ఈ తరుణంలో కూడా కాంగ్రెస్ నేతలని పిలిచి ఉండవచ్చని మరో నాయకుడు తన అభిప్రాయాన్ని వెల్లడించారు. అందువల్లనే తెలంగాణ కాంగ్రెస్‌లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఒకేరోజు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు పలువురు మంత్రులు, కాంగ్రెస్ నేతలు ఢిల్లీ బాట పట్టడంతో రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ మొదలైంది. కేంద్రమంత్రులు, కాంగ్రెస్ అగ్రనేతలతో భేటీల నేపథ్యంలో పాలనాపరమైన అంశాలతో పాటు పార్టీ వ్యవహారాలపై కూడా చర్చలు జరిగే అవకాశం ఉంది.

**ఢిల్లీలో తెలంగాణ కాంగ్రెస్.. ఒకేరోజు హస్తినబాట పట్టిన కీలక నేతలు**

తెలంగాణ కాంగ్రెస్ , కేరాఫ్ ఢిల్లీ. హస్తం పార్టీ కీలక నేతలంతా హస్తిన బాట పట్టడంతో.. అసలు ఏం జరుగుతోందన్న చర్చ జోరందుకుంది. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. పలువురు కేంద్రమంత్రులతోనూ భేటీ అయ్యే అవకాశం ఉంది. అదే సమయంలో కాంగ్రెస్ అగ్రనేతలతో కూడా రేవంత్ రెడ్డి భేటీ అయ్యే అవకాశం ఉండడం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది.

ఇక ఇదే సమయంలో మంత్రి కొండా సురేఖ కూడా ఢిల్లీ చేరుకున్నారు. సురేఖ వెళ్లిన ఫ్లైట్‌లోనే మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి కూడా ఢిల్లీ వెళ్లడం ఆసక్తి రేపుతోంది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో భేటీ కానున్నారు కొండా సురేఖ. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అపాయింట్‌మెంట్ కూడా కోరారు సురేఖ. ముఖ్యమంత్రితోపాటు పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ ఇప్పటికే ఢిల్లీలో ఉండగా మంత్రులు తుమ్మల, సీతక్క కూడా వరుసగా ఢిల్లీ చేరుకుంటున్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కూడా బుధవారం ఢిల్లీ చేరుకుంటారు. కొందరు మంత్రులు పాలనాపరమైన అంశాలపై ఢిల్లీ బాటపట్టగా, మరికొందరు పార్టీ పనులపై హస్తిన చేరుకుంటున్నారు.

కీలక నేతల హస్తిన టూర్‌తో కేబినెట్ విస్తరణపై కూడా టాక్స్ వినిపిస్తున్నాయి. మంత్రిపదవిపై ఎప్పటి నుంచో ఆశలు పెట్టుకున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కూడా ఢిల్లీకి వెళ్లడం, కేసీ వేణుగోపాల్‌ను కలిసే అవకాశం ఉండటం ఆసక్తి రేపుతోంది. ఇక స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఇప్పటికే ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో భేటీ కావడం కూడా చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ తాజా రాజకీయ పరిస్థితులపై ఖర్గేతో చర్చించిన గడ్డం ప్రసాద్.. కేబినెట్‌లో చోటు కల్పించాలని కోరినట్లు ప్రచారం జరుగుతోంది..

## 'శుద్ధీకరణ' పేరుతో సామాజిక అవమానం...

-మొదటిపేజీ తరువాయి

నాయకుల్లో ఒకరైన ఖర్గే ప్రసంగించిన వేదికను ఆ తర్వాత 'శుద్ధి' చేయాల్సిన ప్రదేశంగా చిత్రీకరించడం ఒక వ్యక్తికి జరిగిన అవమానం మాత్రమే కాదని, తరతరాలుగా వివక్ష, సామాజిక వెలివేత, అవమానాలను ఎదుర్కొన్న కోట్లాది దళితుల ఆత్మగౌరవంపై జరిగిన దాడిగా భావించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. "మనిషిని మనిషిగా చూడాలని రాజ్యాంగం చెబుతోందని,కానీ మనిషి నిలిచిన నేలను కూడా 'శుద్ధి' చేయాలనే మనస్తత్వం ఇంకా కొనసాగుతోందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా ఇటువంటి సామాజిక వివక్షకు భారతదేశం సాక్షిగా నిలవాల్సి రావడం అత్యంత దురదృష్టకరం" అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆగస్టు 8న హల్ద్వానీ రామ్‌లీలా మైదానంలో జరిగిన 'విజయ్ శంఖనాద్' బహిరంగ సభలో మల్లికార్జున ఖర్గే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలపైనే ప్రసంగించారని ఉత్తమ్ గుర్తుచేశారు. ఖర్గే ఏ మతాన్నీ, ఏ వర్గాన్నీ ప్రస్తావించలేదని, ఎవరికీ వ్యతిరేకంగా మాట్లాడలేదని తెలిపారు. అయితే సభ జరిగిన రెండు రోజుల తర్వాత అదే వేదికపై శ్రీరామ్ సేన ధర్మార్థ సేవా న్యాస్‌కు చెందిన సభ్యులు 'శుద్ధీకరణ' హవనం నిర్వహించారని పేర్కొన్నారు. అవమానించినవారిని వదిలేసి... ప్రశ్నించిన రాహుల్‌పై కేసులు పెట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

# క్యాన్సర్ బాధిత కుటుంబానికి వైఎస్ఆర్‌సీపీ అండ

## దామెర్ల రామారావు వైద్య చికిత్సకు రూ.4 లక్షల ఆర్థిక సహాయం

**ఎటపాక, సెప్టెంబరు 1 (ప్రజాజ్యోతి):** పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న కార్యకర్తల కుటుంబాలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. ఎటపాక మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో క్యాన్సర్‌తో బాధపడుతున్న దామెర్ల రామారావు కుటుంబానికి రూ.4 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. వైఎస్ఆర్‌సీపీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు దామెర్ల రేవతి భర్త దామెర్ల రామారావుకు ఇటీవల గొంతు క్యాన్సర్ నిర్ధారణ కావడంతో హైదరాబాద్‌లోని రెనోవా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శస్త్రచికిత్స, రేడియేషన్, కీమోథెరపీ తదితర చికిత్సలకు సుమారు రూ.8 లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు తెలిపినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న దామెర్ల రేవతి ఈ విషయాన్ని నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన ధనలక్ష్మి, విషయాన్ని వైఎస్ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన రేవతి కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తక్షణ సహాయంగా రూ.4 లక్షల చెక్కును నాగులపల్లి ధనలక్ష్మికి అందజేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం ఎటపాక మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నాగులపల్లి ధనలక్ష్మి దామెర్ల రేవతి నివాసానికి వెళ్లారు. రామారావును పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



క్యానన్సర్ బాధిత కుటుంబానికి వైఎసాఆర్‌సీపీ ఆర్టిక సహాయం
దామెర్ల రామారావుకు రూ.4 లక్షల చెక్కును అందజేస్తున్న
నియోజకవర్గ ఇంచార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి, పార్టీ నాయకులు, కార్యకర్తలు


అందించిన రూ.4 లక్షల చెక్కును దామెర్ల రేవతి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ.. కష్టకాలంలో పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రామారావు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కురినాల వెంకటేశ్వర్లు (బుజ్జి), గుండాల ఎంపీటీసీ, ఎటపాక మండల సోషల్ మీడియా కమిటీ అధ్యక్షుడు గొంగడి వెంకటరామిరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు గుడిమల్ల నాగలక్ష్మి, జడ్పీటీసీ ఉబ్బా సుస్మిత, ఎంపీపీ కాకా కామేశ్వరి, యువజన విభాగం మండల అధ్యక్షుడు తోట శశికుమార్, పబ్లిసిటీ విభాగం మండల అధ్యక్షుడు ముత్తిబోయిన రాము, ఎంపీటీసీలు బోరం అంజలి, కమల, పురుషోత్తపట్నం గ్రామ కమిటీ అధ్యక్షుడు సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బుద్ధ ఆదినారాయణ, గుండాల గ్రామ కమిటీ అధ్యక్షుడు కాకాని సురేష్, ఆటో జేఏసీ అధ్యక్షుడు మర్మం శంకర్, ఐటీ విభాగం మండల అధ్యక్షుడు అన్నెం జయచంద్రారెడ్డి, కుందూరు రామిరెడ్డి, ముర్తాల రామిరెడ్డి, అన్నెం ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి



**బనగానపల్లె :సెప్టెంబర్ =01 ప్రజాజ్యోతి** నేడు అనగా 02-09-2026 వ తేదీ బుధవారం ఉదయం 9 -00 గంటలకు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారి ఆధ్వర్యంలో మహానేత డాక్టర్ స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి వర్ధంతి సందర్భంగా బనగాన పల్లె పెట్రోల్ బంక్ కూడలి వద్ద కల వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించబడును. కావున బనగానపల్లె మండలంలోని అన్ని గ్రామాల వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు,వైఎస్సార్సీపీ ప్రజా ప్రతినిధులు, అన్ని అనుబంధ సంఘాల కన్వీనర్లు,సభ్యులు, సోషల్ మీడియా ప్రతినిధులు అందరూ తప్పక హాజరు కావలయును.సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ అధికార ప్రతినిధి

## ఆకాశాన్ని అంటుతున్న నిత్యవసర సరుకులు ఇబ్బందులు పడుతున్న ప్రజలు ఎంపీపీ. చీర్ల సురేష్ యాదవ్



**ప్రజా జ్యోతి, చెన్నూరు, సెప్టెంబర్ 1** రాష్ట్రంలో నిత్యవసర సరుకులు ఆకాశాన్ని వందుతున్న కూటమి ప్రభుత్వానికి చీమకుట్టినటయినా లేదని మండల అధ్యక్షులు చీర్ల సురేష్ యాదవ్ ధ్వజమెత్తారు. ఆయన చెన్నూరులో మంగళ వారం సమావేశంలో మాట్లాడుతూ సరుకులు నిత్యవసర సరుకులు అవకాశం అంటున్న పేద ప్రజల నడ్డి విరుస్తున్నప్పటికీ కూటమి ప్రభుత్వం ఇటువంటి నివారణ చర్యలు తీసుకోవడం దారుణమని అన్నారు, గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో నిత్యావసర సరుకులు పెరిగాయని అప్పటి ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ బాదుడే బాదుడు అనే కారుకు నిర్వహించారని. ఇప్పటి కూటమి ప్రభుత్వంలో 20% నుంచి 30% నిత్య సగం పెరిగిన ప్రభుత్వం పట్టించుకోకపోవడం ఇప్పుడు తనకే పేరు పెట్టాలని పరిశీలించారు. ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విమర్శించడమే అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని, ప్రజలు చేసింది ఏమీ లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం నిత్యవసర సరుకుల ధరలను తగ్గించి ప్రజలను ఆదుకోవాలని ఆయన అన్నారు

# హలో మాల చలో మార్కాపురం

**నంద్యాల:సెప్టెంబర్=01 ప్రజాజ్యోతి** హలో మాల చలో అనే నినాదంతో సెప్టెంబర్ ఆరవ తారీఖున మార్కాపురంలో జరగబోయే రాజ్యాంగ పరిరక్షణ సభను జయప్రదం చేయాలని మాల సంఘాల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి దస్తగిరి పిలుపునిచ్చారు అందులో భాగంగా మంగళవారం నాడు కొలిమిగుండ్ల పట్టణంలో కరపత్రాలను విడుదల చేశారు ఈ సందర్భంగా దస్తగిరి మాట్లాడుతూ నంద్యాల జిల్లా నలుమూలల నుండి మాల మహానాడు సంఘాలు మాల ఉద్యోగ సంఘాలు మహిళా సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాల ఉద్యోగాల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ బాబు జై భీమ్ రావు పార్టీ అధ్యక్షులు ప్రముఖ హైకోర్టు న్యాయవాది జడ శ్రావణ్ కుమార్ రాజ్యాంగ పరిరక్షణ అధ్యక్షులు ప్రఖ్యాత గాయకులు రేంచర్ల రాజేష్ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు అన్నవరపు కిషోర్ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పందు అశోక్ బాబు హాజరవుతారని తెలియజేశారు ఈ



కార్యక్రమంలో మాల సంఘాల రాయలసీమ అధ్యక్షులు బి మద్దిలేటి రాష్ట్ర కార్యదర్శి మారం నాగరాజు జిల్లా కార్యదర్శి కేశవుడు మాల మహానాడు నంద్యాల జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు వెంకటలక్ష్మి బనగానపల్లె నియోజకవర్గం అధ్యక్షురాలు శ్రీరాములు శ్రీదేవి కొలిమిగుండ్ల మాల మహానాడు మండల గౌరవ అధ్యక్షులు మండల స్వామి దాసు ఓబులేసు తదితరులు పాల్గొన్నారు

# సీసీ రోడ్ల ప్రారంభోత్సవం చేసిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

**నంద్యాల:సెప్టెంబర్=01ప్రజాజ్యోతి** బనగానపల్లె పట్టణంలోని రంగరాజుపేట, కస్బా ప్రాంతాల్లో డీఎంఎఫ్ నిధులతో చేపట్టిన రూ.64 లక్షల విలువైన సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించడం సంతోషంగా ఉంది. రంగరాజుపేటలో రూ.36 లక్షలు, మండల పరిషత్ పాఠశాల కస్బా వద్ద రూ.28 లక్షలతో పనులు చేపట్టాము. 2014--19 మధ్య టీడీపీ హయాంలో రూ.8.32 కోట్లు ఖర్చు కాగా, 2019--24 మధ్య వైసీపీ హయాంలో కేవలం రూ.1.21 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో బనగానపల్లె అభివృద్ధికి భారీగా నిధులు మంజూరు చేసి పనులకు వేగం పెంచాము. ఆర్అండ్‌బీ పరిధిలో రూ.35 కోట్ల పనులు, పంచాయతీరాజ్ శాఖలో దాదాపు రూ.59 కోట్లతో 310 పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయి. అలాగే రూ.20 లక్షల సొంత నిధులతో రెండు ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్లు, ఏరియా ఆసుపత్రికి



రూ.40 లక్షల విలువైన వైద్య పరికరాలు అందించాము.ప్రజల అవసరాలకు అనుగుణంగా షాదీఖానా నిర్మాణానికి ప్రభుత్వం కేటాయించిన రూ.1 కోట్లకు తోడు మరో రూ.1 కోటి సొంత నిధులు సమకూర్చి మొత్తం రూ.2 కోట్లతో పనులు చేపట్టాము. శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి, విస్తరణకు రూ.1.10 కోట్ల సొంత నిధులు వెచ్చించాము.అన్నారు

# ఉమ్మడి అనంతపురం జిల్లా సమన్వయకర్తలతో ముఖ్య సమావేశం నిర్వహించిన పి వి మిథున్ రెడ్డి

**సెప్టెంబర్ 1 ప్రజా జ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు:-** నిన్న బెంగళూరులో రాజంపేట పార్లమెంట్ సభ్యులు, శ్రీ పి.వి. మిథున్ రెడ్డి గారి స్వగృహంలో ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షులు, పార్లమెంట్ పరిశీలకులు మరియు ఉమ్మడి అనంతపురం జిల్లాలోని నియోజకవర్గాల సమన్వయకర్తలతో ముఖ్య సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ ముఖ్య సమావేశానికి రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త గౌరవనీయులు శ్రీ మెట్టు గోవిందరెడ్డి గారు మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ శ్రీ మెట్టు విశ్వనాథ్ రెడ్డి గారు పాల్గొన్నారు.పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ స్థానిక సంస్థల ఎలక్షన్లు(లోకల్ బాడీ) ఎలక్షన్ లో ఏ విధంగా ఎదుర్కోవాలి అని మరియు ప్రజా సమస్యలపై సమావేశంలో ముఖ్యంగా చర్చించడం జరిగింది పత్రిక విలేకరులకు తెలియజేశారు.



## మాదిగ దళ పోరాట సమితి రామాపురం మండల అధ్యక్షుడిగా అగ్రహారం రాణా ప్రతాప్ నియామకం

**రామాపురం, సెప్టెంబర్ 01 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గ పరిధి లోని రామాపురం మండల మాదిగ దళ పోరాట సమితి అధ్యక్షుడిగా అగ్రహారం రాణా ప్రతాప్ నియమితులయ్యారు. సమితి రాష్ట్ర అధ్యక్షులు పెద్ద పల్లి శేఖర్, రాష్ట్ర కమిటీ సభ్యుల ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టినట్లు జిల్లా అధ్యక్షులు పెద్దపల్లి అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలి పారు. మండల పరిధిలో సంస్థ బలోపేతానికి, దళిత హక్కుల సాధనకు రాణా ప్రతాప్ నిరంత



రం కృషి చేయాలని ఈ సందర్భంగా జిల్లా కమిటీ ఆకాంక్షించింది. తన నియామకానికి సహకరించిన సమితి రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్, జిల్లా అధ్యక్షులు పెద్దపల్లి అశోక్ కుమార్ మరియు రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులకు రాణా ప్రతాప్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని, మండలంలో సమితి బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## కూటమి ప్రభుత్వంలో సంక్షేమానికి పెద్దపీట




**కోవెలకుంట్ల:సెప్టెంబర్ =01ప్రజాజ్యోతి** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం రాష్టం లో సంక్షేమానికి పెద్ద పీట వేస్తోందని తెలుగుదేశం పార్టీ మాజీ కార్యదర్శి గడ్డం రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం కోవెలకుంట్ల పట్టణంలో ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు.అభివృద్ధి తోపాటు, సంక్షేమానికి పెద్దపీట వేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల మనసులో చెరగని స్థానాన్ని సంపాదించారని ఆయన కొనియాడారు.

## ఎన్టీ ఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల పంపిని కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి బీసీ జనార్ధనరెడ్డి



**బనగానపల్లె :సెప్టెంబర్=01 ప్రజాజ్యోతి** బనగానపల్లె రంగరాజుపేటలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారి యోగక్షేమాలు తెలుసుకుని అవ్వాతాతలకు ఇంటి వద్దే పింఛన్లు అందజేశారు ఈ సందర్భంగా ప్రజా సమస్యలు, మౌలిక సదుపాయాలపై ప్రజల అభిప్రాయాలను నేరుగా తెలుసుకున్నారు. రాష్ట్రంలో రూ.73,506 కోట్ల పింఛన్లు అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిది. ఇచ్చిన మాట ప్రకారం పింఛన్‌ను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచాము. సెప్టెంబర్‌లో 61.92 లక్షల మందికి పైగా లబ్ధిదారులకు రూ.2,693 కోట్ల పింఛన్లు అందిస్తున్నామన్నారు

## పార్తీవ దేహానికి నివాళులర్పించిన బీసీ ఇందిరారెడ్డి




**కోవెలకుంట్ల:సెప్టెంబర్ =01 ప్రజాజ్యోతి** కోయిలకుంట్ల మండలం గుంజలపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ శ్రీ గాలి పుల్లారెడ్డి అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి వారి నివాసానికి చేరుకుని ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు

## ఉమ్మడి అనంతపురం జిల్లా సమన్వయకర్తలతో ముఖ్య సమావేశం



**సెప్టెంబర్ 1 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :-** నిన్న బెంగళూరులో రాజంపేట పార్లమెంట్ సభ్యులు, శ్రీ పి.వి. మిథున్ రెడ్డి గారి స్వగృహంలో ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షులు, పార్లమెంట్ పరిశీలకులు మరియు ఉమ్మడి అనంత పురం జిల్లాలోని నియోజకవర్గాల సమన్వయకర్తలతో ముఖ్య సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ ముఖ్య సమావేశానికి ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి గారు పాల్గొన్నారు.పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ స్థానిక సంస్థల ఎలక్షన్లు(లోకల్ బాడీ) ఎలక్షన్ లో ఏ విధంగా ఎదుర్కోవాలి అని మరియు ప్రజా సమస్యలపై సమావేశంలో ముఖ్యంగా చర్చించడం జరిగింది.

## దళిత సమస్యలపై పెద్ద ఎత్తున ఉద్యమం సాకే హరి



**సెప్టెంబర్ 1 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :-** రాష్ట్ర వ్యాప్తంగా దళిత సమస్యలపై పెద్ద ఎత్తున ఉద్యమం చేయాలని ఎస్సీ ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి అన్నారు.మంగళవారం అనంతపురం నగరం కా"గణేనాయక్ భవన్ ల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కుల వివక్ష లేని సమాజం కోసం శంఖారావం రౌండ్ టేబుల్ సమావేశంలో సాకే హరి పాల్గొని మాట్లాడుతూ.. స్వతంత్ర భారతదేశంలో దళితులు చస్తే పూడ్చడానికి స్మశాన వాటికలు లేకపోవడం సిగ్గు చేటన్నారు.

## కుడేరు లో వైయస్ఆర్ వర్ధంతి కార్యక్రమం ను విజయవంతం చేయండి

**-ఎంపిపి నారాయణ రెడ్డి**

**-మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి**




**సెప్టెంబర్ 1 ప్రజా జ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు:-** ఉరవకొండ నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర పీఏసీ మెంబర్ శ్రీ.వై.విశ్వేశ్వర్ రెడ్డి గారు శ్రీ.వై.ప్రణయ్ కుమార్ రెడ్డి గారి ఆదేశాలతో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి వర్యులు డాక్టర్ వై ఎస్ రాజశేఖరరెడ్డి గారి17 వ వర్ధంతి సందర్భంగా వర్ధంతి కార్యక్రమాన్ని కూడేరు మండల హెడ్ క్వాటర్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహం దగ్గర నిర్వహించడం జరుగుతుంది.ప్రియతమ నేత గారి విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించడం జరుగుతుంది.వైఎస్ఆర్ ఆశయాలను గుండెల్లో నింపుకున్న కుడేరు మండల ప్రజాప్రతినిధులు, మండల నాయకులు ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, అనుబంధ సంఘాల నాయకులు, సోషల్ మీడియా సైనికులు మరియు వైయస్సార్ గారి అభిమానులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఎంపిపి నారాయణ రెడ్డి,కన్వీనర్ రామచంద్ర రెడ్డి పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ భూమి ఆక్రమణపై విచారణ

**పాఠశాల భవనాల కూల్చివేత వ్యవహారంపై అధికారుల కమిటీ దర్యాప్తు**



ఎటపాక మండలం పాత గౌరీదేవిపేటలో ప్రభుత్వ భూమి ఆక్రమణ, పాఠశాల భవనాల కూల్చివేత వ్యవహారంపై పరిశీలిస్తున్న ఆధికారుల కమిటీ

**ఎటపాక, సెప్టెంబరు 1 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలం పాత గౌరీదేవిపేట గ్రామంలో అనుమతులు లేకుండా ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించడం, పాఠశాల భవనాలను కూల్చివేసిన వ్యవహారంపై మంగళవారం అధికారుల కమిటీ విచారణ చేపట్టింది. ఈ విచారణలో ఎటపాక సర్కిల్ ఇన్ స్పెక్టర్ వి.కృష్ణ, ఎస్సై జి.అప్పలరాజు ఎంపీడీఓ ఎల్.విజయ్ దత్ , ఎంఆర్ఓ కె .శ్రీనివాసరావు, ఎంఈఓ సరియం రాజులు పాల్గొన్నారు. అధికారుల పరిశీలనలో పాఠశాల భవనాలు బేస్మెంట్ స్థాయిలో ఉండగానే కూల్చివేసినట్లు గుర్తించినట్లు సమాచారం. ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు వీలుగా అక్కడి నిర్మాణాలను తొలగించినట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించినట్లు తెలిసింది. అనుమతులు లేకుండా గన్నవరం గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆకుల దయాకర్ ఈ చర్యకు పాల్పడినట్లు అధికారులు పేర్కొన్నట్లు సమాచారం. విచారణ సందర్భంగా ఈ విషయాన్ని దయాకర్ అంగీకరించినట్లు అధికారులు తెలిపారు. ఈ వ్యవహారంలో ప్రభుత్వ భూమి హద్దులను నిర్ధారించేందుకు ఎంఆర్ఓ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి నివేదిక సిద్ధం చేయనున్నారు. సర్వే నివేదిక అందిన అనంతరం తదుపరి చర్యలకు పోలీసులు రంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించడం, ప్రభుత్వ పాఠశాల భవనాలను అనుమతులు లేకుండా కూల్చివేయడం వంటి అంశాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు.

# జోహార్ వైయస్ఆర్- వైయస్సార్ అమర్ హై


**రేపు ద లెజెండ్ డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 17వ వర్ధంతి సందర్భంగా మండల వైయస్సార్సీపి శ్రేణులకందరికీ పిలుపు ??**

మన ప్రియతమ నేత, దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ యెడుగూరి సందింటి రాజశేఖర్ రెడ్డి( జూలై 8, 1949 – సెప్టెంబర్ 2, 2009) వర్ధంతిని పురస్కరించుకుని రేపు సెప్టెంబర్ 2వ తేది బుధవారం ఉదయం 9:30 గం.లకు చెన్నూరు టౌన్ ట్రంకు రోడ్డులో జిల్లా పరిషత్ హైస్కూల్ ఎదురుగా ఉండే వైయస్సార్ విగ్రహం వద్ద వైఎస్ఆర్సిపి చెన్నూరు మండల కన్వీనర్ జీవన్ భాస్కర్ రెడ్డి, వైయస్సార్సీపి చెన్నూరు టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ గార్ల ఆధ్వర్యంలో ప్రత్యేక నివాళీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. వైయస్సార్ కేవలం నాయకుడు మాత్రమే కాదు కోట్లాదిమంది పేదల పాలిట పెన్నిధి, 6సార్లు ఎమ్మెల్యేగా, 4 సార్లు ఎంపీగా గెలిచిన ఓటమి ఎరుగని వీరుడు, రాజకీయ శత్రువుల చేతనే పొగడింపబడిన అజాత శత్రువు, అపర భగీరథుడు ( జలయజ్ఞ ప్రదాత), రైతుల పాలిట ఆపద్బాంధవుడు, ఆంధ్రప్రదేశ్ ఆడపడుచుల పాలిట ఆత్మబంధువు, ఆరోగ్యశ్రీ ప్రధాత– పేదవాడి ప్రాణానికి కార్పొరేట్ వైద్యంతో భరోసా ఇచ్చిన ప్రాణదాత, ఫీజు రీయింబర్స్మెంట్– పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదని భావించిన విద్యా ప్రదాత, ముస్లింలకు 4% రిజర్వేషన్ కల్పించిన కరుణామూర్తి, విద్యాప్రదాత, వైయస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఆయన చూపిన రాజీలేని పోరాటపటిమ, రాజకీయాలలో మాట తప్పని మడిమ తిప్పని నైజముగల మారాజు, తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన వైయస్సార్ గారి ఆశయాలను స్మరించుకుంటూ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లర్పించి శ్రద్ధాంజలి ఘటించనున్నాము. కావున ఈ కార్యక్రమంలో చెన్నూరు మండల పరిధిలోని వైయస్సార్సీపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, జడ్పిటిసి, ఎంపీటీసీ లు, మాజీ సర్పంచులు, వార్డు మెంబర్లు, నాయకులు, అన్ని అనుబంధా విభాగాల అధ్యక్షులు, పాత్రికేయ మిత్రులు, సోషల్ మీడియా ప్రతినిధులు, వైయస్సార్ అభిమానులు మరియు ముఖ్యంగా పార్టీకి ప్రాణాలైనా కార్యకర్తలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసినదిగా వైయస్ ఆర్సీపీ ప్రతీ నాయకునికి, కార్యకర్తకి, అభిమానికి పేరుపేరునా రావాలని కోరుకుంటూ పిలుపునిస్తున్నాము. చెన్నూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల నుండి ఆ గ్రామానికి సంబంధించిన నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పించే కార్యక్రమానికి రావాలని విజ్ఞప్తి చేస్తున్నాము. వైయస్సార్ అంటే ఒక వ్యక్తి కాదు – ఒక శకం

ఇట్లు

మండల వైఎస్సార్సీపీ

కార్యాలయం.




# వృద్ధులు, దివ్యాంగులు, వితంతు మహిళలకు ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ కొండంత అండ

**బిలకలగూడూరులో పింఛన్లు పంపిణీ చేసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**



**నంద్యాల:సెప్టెంబర్=01 ప్రజాజ్యోతి** వృద్ధులు, దివ్యాంగులు, వితంతు తదితర అర్హులైన పింఛన్ దారులకు ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ కొండంత అండ అని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. మంగళవారం నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం గడివేముల మండలం బిలకలగూడూరు గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ వెయ్యి రూపాయలు పెంచేందుకు వైసీపీ అధినేత జగన్ ప్రభుత్వంకు ఇదేళ్ళు పట్టిందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారం లోకి వచ్చిన వెంటనే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పెంచిన వెయ్యి రూపాయల ప్రకారం మూడు నెలల మూడు వేలు, పెంచిన నాలుగు వేలు, మొత్తం రూ. 7 వేలు అర్హులైన వారికి పంపిణీ చేశారని, దివ్యాంగుల మూడు వేల పెన్షన్ రెట్టింపు చేసి నెలకు ఆరువేల రూపాయలు ఇచ్చిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కిందని, 100 శాతం వికలత్వం ఉన్న దివ్యాంగులకు, అనారోగ్యంతో మంచానికే పరిమితమైన బాధితులకు నెలకు రూ. 10 వేలు ప్రతి నెల ఇంటి వద్దకే వచ్చి ఇస్తుంది మా మంచి ఉమ్మడి ప్రభుత్వం అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లు అందజేసి, వారి యోగక్షేమాలను తెలుసుకున్నాననీ, పేద, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు సహా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సకాలంలో చేరేలా కృషి చేయడం మా ప్రభుత్వ బాధ్యత అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఈ కార్యక్రమంలో గడివేముల తహసీల్దార్ వెంకటరమణ, ఎంపీడీఓ వాసుదేవగుప్త, ఏ ఓ పవన్ కుమార్, టీడీపీ నాయకులు, మాజీ జడ్పీటీసీ కో –ఆప్షన్ సభ్యులు రఫిక్, గ్రామ టీడీపీ నాయకులు జయంత్ రెడ్డి, యుగంధర్, మాజీ ఎంపీటీసీ భాస్కర్, కె. బొల్లవరం బాబుల్ రెడ్డి, మాజీ గ్రామ సర్పంచ్ మాలిక్ బాషా తదితరులు పాల్గొన్నారు.


# వెన్నుపోటుకు కేరాఫ్ చంద్రబాబు



**-- వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సైఫుల్లా బేగ్**

**సెప్టెంబర్ 1 ప్రజా జ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :-** ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం.. అధికారంలోకి వచ్చాక వెన్నుపోటు పొడవడం చంద్రబాబుకు అలవాటేనని వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు సైఫుల్లా బేగ్ తెలిపారు. మంగళవారం నగరంలోని 19, 27, 28, 29 డివిజన్లలోని 30, 31, 36, 37, 38, 39 సచివాలయాల పరిధిలో ఉన్న యువజన విభాగం నేతలు, వైసీపీ నాయకులతో సాయినగర్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినా యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. 20 లక్షల ఉద్యోగాలు, నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి పేరుతో మాయమాటలు చెప్పి 26 నెలలుగా మోసం చేస్తున్నారన్నారు. గతంలోనూ ఇంటికో ఉద్యోగం పేరుతో మోసం చేశారని గుర్తు చేశారు. కూటమి పాలనలో సంక్షేమ పథకాల్లో కోతలు తప్పితే ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో భాగంగా యువజన విభాగం కీలకంగా పనిచేయాలని సూచించారు. కష్టపడిన ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని చెప్పారు. త్వరలోనే కార్యకర్తలందరికీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో ఐడీ కార్డులను పంపిణీ ఉంటుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో చంద్రబాబు మోసాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో 19వ డివిజన్ కన్వీనర్ అనుదీప్ రెడ్డి, యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు దాదా ఖలందర్, నగర ఉపాధ్యక్షుడు వినీత్, జిల్లా కార్యదర్శి హర్షవర్ధన్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాకే శ్రీనివాసులు , 28 వ డివిజన్ కన్వీనర్ రవి , సోషల్ మీడియా విభాగం నగర ఉపాధ్యక్షుడు అబ్బాస్ , మైనార్టీ విభాగం కార్యదర్శి షేక్ జావీద్ , సోషల్ మీడియా విభాగం టౌన్ సెక్రటరీ మనోజ్ , ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఈశ్వరయ్య, యువజన విభాగం నాయకులు పాల్గొన్నారు.

## నంద్యాల : వెలుగోడు రిజర్వాయర్ ముట్టడికి వైసీపీ పిలుపు..



**నంద్యాల: సెప్టెంబర్=01 ప్రజాజ్యోతి** 500 ట్రాక్టర్లతో రిజర్వాయర్ను ముట్టడిస్తామని వైసీపీ నేతలు వెలుగోడు రిజర్వాయర్ ముట్టడికి అనుమతి లేదంటున్న పోలీసులు రిజర్వాయర్ దగ్గర భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు వైసీపీ నేతలకు పోలీసుల నోటీసులు.అరెస్టులకు భయ పడేది లేదన్న మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి శిల్పా చక్రపాణిరెడ్డి ఇంటి వద్ద భారీగా పోలీసుల మోహరింపు

## మీముద్దుల కుమారుడు, యు.విక్. అకీరానందన్ కి,పుట్టినరోజు శుభాకాంక్షలు!..

డాక్టర్ పృద్విరాజ్!..



**వి.ఆర్.పురం,సెప్టెంబర్1(ప్రజాజ్యోతి ప్రతినిధి)**మీముద్దుల కుమారుడు యూ.విక్. అకిరానందన్,కిముందుగా పుట్టిన రోజు శుభాకాంక్షలు, నిండునూరేళ్ళు ఆయూరా రోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుతున్నానని డాక్టర్ పృద్విరాజ్ అన్నారు. మంగళవారం ఉదయం యూవిక్ అకీరానందన్ మొదటి పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ వైద్యఆరోగ్య శాలలో రోగులకు, పండ్లు ,బ్రెడ్,బిస్కెట్లు, ప్రభుత్వ వైద్యులు డాక్టర్ పృద్విరాజ్,చేతుల మీదుగా పంపిణీచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పృద్విరాజ్,మాట్లాడుతూ మంచి నిర్ణయం తీసుకున్నారు. ఇలాపేదలైనరోగులకు పండ్లు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు.నేడుఇలాంటి మంచి నిర్ణయంతీసుకున్న పెడపెట్ల అకీరానందన్, తల్లిదండ్రులను ఆయనఅభినందించారు.ఈ పండ్లు పంపిణీ కార్యక్రమంలో జనసేన పార్టీ అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, తల్లిదండ్రులు పెడపేట్ల జ్యోతి,పవన్ కళ్యాణ్, దంపతులు,రోగులు తదితరులు హాజరయ్యారు.

# త్రాగు సాగు నీటి కోసం పాటుపడుతున్న కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె :, సెప్టెంబర్ =01 ప్రజాజ్యోతి** పార్టీలకు అతీతంగా రైతు శ్రేయస్సు కొరకు వెలుగోడు రిజర్వాయర్ పరిశీలనకు పార్టీ నేతలతో కలిసి బయలు దేరిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అడుగడుగునా అడ్డుకున్న పోలీసులు. పోలీసుల తీరుకు నిరసనగా రోడ్డు మీద బైఠాయించి పార్టీ నేతలతో కలిసి నిరసన వ్యక్తం చేసిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి రైతుల కోసం వెళుతుంటే పోలీసులు అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం... పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్న రైతుల గోడు వినపడటం లేదా.... మీరు కూడా రైతు పండించిన పంటనే తింటారు కదా..... ఎల్ నినో ప్రభావంతో నీటి కష్టాలు అంటున్న జిల్లా మంత్రులు.... తెలంగాణ రాష్ట్రానికి ఎల్ నినో ప్రభావం లేదా. రాయలసీమ రైతాంగానికి మోసం చేస్తున్న జిల్లా మంత్రులు.... తెలంగాణ ప్రభుత్వం కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 3 లక్షల 25,000 వేల ఎకరాలకు శ్రీశైలం రిజర్వాయర్ నుంచి నీటిని ఎలా తీసుకువెళుతున్నారు మంత్రులు....విద్యుత్ పేరుతో రోజుకు 33,000 వేల క్యూసెక్కులు నీరు ఎలా తరలిస్తున్నారు.... వారికి లేని ఎల్ నినో మనకు మాత్రమే ఉందా మంత్రులు.... చంద్రబాబు అధికారంలోకి వచ్చాడంటే కరువు తాండవిస్తుంది.... జిల్లా ద్వారా నీరు వెళుతున్న అందించలేని చేతకాని దద్దమ్మ ప్రభుత్వం కూటమి ప్రభుత్వం....రైతుకు నీళ్లే ఇవ్వము అంటున్న మంత్రులు రాజీనామా చేయండి..... నంద్యాల జిల్లాలో 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో టీడీపీ ని గెలిపించిన రైతులకు న్యాయం చేయండి.... మీరు,మీ ప్రభుత్వం చేతకాని ప్రభుత్వం.... రాయలసీమ లోని అన్ని జలాశయాలకు నీరు నింపే వరకు.... వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో పోరాటాలు సాగిస్తూనే ఉంటాం... కూటమి ప్రభుత్వానికి మెడలు వంచి అయిన జలాశయాలు నింపుకొందాం పాల్గొన్న నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, నందికొట్కూరు ఇంచార్జీ ధార సుధీర్,కర్నూలు కార్పొరేషన్ మాజీ మేయర్ బివై రామయ్య ,వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి పోచా శీలా రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ధవఖాణకు పోటెత్తిన జ్వర పీడితులు!











**మనస్ఫూర్తిగా"స్వచ్ఛమైన"వైద్య సేవలు అందిస్తున్నాం!..**

**గతవారంరోజులుగా సుమారు100 ఒపీ చూస్తున్నాం!..**

**డాక్టర్ పృద్విరాజ్!..**

**వి.ఆర్.పురం,సెప్టెంబర్1(ప్రజాజ్యోతి ప్రతినిధి)** నాణ్యమైన, స్వచ్ఛమైన వైద్య సేవలు,అందిస్తున్నామని ఏజెన్సీ ప్రాంతంలో స్వల్పజ్వరాలతో ప్రజలుఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ఒక వారం రోజులుగా ఒపీ గణనీయంగా పెరిగిందని డాక్టర్ పృద్విరాజ్, తెలిపారు. మంగళవారం రేఖపల్లి,ప్రభుత్వ దవఖానలో పి.హెచ్.సి,లో "రోగులరద్దీ" ఎక్కువగాఉండటంతో ప్రజాజ్యోతి కొద్దిసేపు క్షుణ్ణంగా పరిశీలించి, ఒపీ వివరాలు ఆడిగి తేలుసుకున్నారు.డాక్టర్ పృద్విరాజ్, మాట్లాడుతూ గతవారం రోజులుగా రోగుల సంఖ్యగణనీయంగా పెరిగిందని, సిబ్బంది సహకారంతో ఉదయం నుండి సాయంత్రంవరకు రోగులను చూస్తూ వైద్య సేవలు అందిస్తున్నామని వివరించారు. సుమారు8 బెడ్స్ పై రోగులకు సేవలు అందిస్తున్నామని సూచించారు.

**సహనం ఓర్పుతో!..**

సహనం ఓర్పుతో రోగులను పరీక్షించి మందులు ఇస్తూ అవసరమైన వారికి సెలైన్ పెట్టి చికిత్సలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఏజెన్సీ దూర ప్రాంతాలనుండి మాపైనమ్మకంతో వచ్చేరోగులకు అవసరమైన వైద్యసేవలు అందిస్తున్నామని ప్రభుత్వం మమ్ములనునియమించింది వైద్యసేవలకోసమని, 100%సేవలు అందించాల్సిన అవసరం ఎంతైనాఉందని చెప్పారు.ప్రజల నమ్మకం,సిబ్బంది సహకారం,ఉన్నతవరకు నిస్సందేహంగా ప్రజల కోసం రేయింపగళ్ళు వైద్య సేవలు అందించేందుకు నేను నాతోపాటు ఉన్న వైద్యులు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు.

**మందులుకులోటు లేదు..!**

రేఖపల్లి పి.హెచ్.సి,లో మందులకు ఇబ్బందులులేవని కావాల్సిన అన్నీరకాలు మందులు ఉన్నాయని,ప్రభుత్వం నుండి ఎప్పటికప్పుడు మందులు స్టాక్ వస్తున్నాయని సూచించారు.రక్త పరీక్షలు నిర్వహించి,అవసరమైన చికిత్స చేస్తున్నామన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోఅవసరమైన గ్రామాలకు ధోమతెరలు అందించడం జరిగిందని తెలిపారు.మలేరియా మహమ్మారి ప్రభావిత ప్రాంతాల్లో నాగేంద్రపురం,అన్నవరం, రెడ్డిగుంపు, సుద్దగూడెం, బురుగువాడ,రామాపురం,సున్నం మట్కా, ధర్బలంక, సోకిలేరు,గుల్లేటి వాడ,టేకులూరు, సోడిపహాడ్, కుందులూరు, కొక్కెరగూడెం, జల్లివారిగూడెం, కన్నంపేట, కన్నాయిగూడెం,సున్నవారిగూడెం,జల్లివారిగూడెం, అక్కంపాలెం, తదితర గ్రామాల్లో (లాంగ్ లాస్టిజ్ ఇన్సెక్టే సైడ్ నెట్)అందించామని పేర్కొన్నారు.ఈ నెట్ క్రిమి సంహారక మధుపూసిన ధోమతెరని వివరించారు.

**ప్రతీరోజు ఏదో ఒక ప్రాంతంలో!..**

ప్రతీరోజూ ఏదోఒక గ్రామంలో మెడికల్ క్యాంపుఏర్పాటుచేసి ఆగ్రామంలో ఉన్నప్రతీ ఒక్కరికీ రక్తపరీక్షలునిర్వహించి వైద్యసేవలు అందిస్తూ ఉన్నామని సూచించారు.డోర్ "టూ" డోర్,క్యాంపియన్ చేస్తూ ఆరోగ్యనియమాలను వివరిస్తున్నామని పేర్కొన్నారు.


**గ్రామాల్లో!..**

గ్రామాల్లోహెల్త్అసిస్టెంట్లు,ఆరోగ్య కార్యకర్తలు,ఏ.ఎన్.ఏం,లు ఎప్పటికప్పుడు సర్వేలుచేసి రక్తనమూనాలు సేకరించి అవసరమైన ప్రాంతాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటుకు సహకరిస్తున్నారని తెలిపారు.అవసరం ఉన్న గ్రామాల్లో అక్కడేఉండి సేవలుఅందించిన సందర్భాన్ని ఆయనగుర్తు చేసుకున్నారు.ప్రతీరోజూ,100 మందిపైనే ధవఖణాకు వస్తున్నారని150 మందివచ్చినా,వైద్యసేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని వివరించారు.

# ఎంపీటీసీల గౌరవ వేతనం వెంటనే పునరుద్ధరించాలి

**ఎటపాక ఇన్‌ఛార్జ్ ఎంపీడీవో నాగమణికి ఎంపీటీసీల వినతి**

**ప్రజా సమస్యల పరిష్కారంలో నిరంతరం కృషి చేస్తున్నా నిర్లక్ష్యం తగదు**




ఎంపీటీసీల గౌరవ వేతనం పునరుద్ధరించాలని ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పిస్తున్న ఎంపీటీసీలు

**ఎటపాక, సెప్టెంబరు 1 (ప్రజాజ్యోతి):** మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులకు (ఎంపీటీసీలు) గతంలో మాదిరిగానే గౌరవ వేతనాన్ని తక్షణమే పునరుద్ధరించాలని ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఎటపాక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇన్‌ఛార్జ్ ఎంపీడీవో బి.నాగమణిని కలిసి వారు ప్రత్యేకంగా వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వ హయాంలో ఎంపీటీసీలకు క్రమం తప్పకుండా గౌరవ వేతనం అందేదని, ప్రస్తుత ప్రభుత్వం ఆ సౌకర్యాన్ని నిలిపివేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని ప్రజాప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటిస్తూ గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఎంపీటీసీలు కీలక పాత్ర పోషిస్తున్నారని గుర్తుచేశారు. ప్రజలకు, అధికారులకు మధ్య వారధిగా నిలుస్తున్న తమకు గౌరవ వేతనం ఇవ్వకపోవడం ఎంతమాత్రం సమంజసం కాదన్నారు. గ్రామీణ ప్రాంతాల పురోగతికి నిరంతరం శ్రమిస్తున్న ఎంపీటీసీల సేవలను ప్రభుత్వం గుర్తించాలని, నిలిచిపోయిన గౌరవ వేతనాన్ని వెంటనే పునరుద్ధరించి ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు కాక కామేశ్వరి, పాయం దేవి, పోడియం కుమారి, కంటే రాజు, బోరం అంజలి తదితరులు పాల్గొన్నారు.

## కుడిపూడి చిట్టి అబ్బాయి గారి 78వ జయంతి వేడుకలు ఘనంగా



**అంబేద్కర్ కోనసీమ జిల్లా సెప్టెంబర్ 1 ( ప్రజా జ్యోతి ప్రతినిధి ) ఈరోజు అమలాపురం:** మాజీ శాసనసభ్యులు మాజీ జిల్లా ఇన్చార్జ్ అయినటువంటి స్వర్గీయ కుడిపూడి చిట్టబ్బాయి గారు 78వ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి ఆయన సౌమ్యుడు యతభాషి నియోజకవర్గంలో అన్ని మతా లు ను కులాల ను అందరిని ఆదరించి బీసీ ఎస్సీ మైనారిటీ ఓసీలకు ఆయన చేసిన సేవలు మరోరానివి ఆయన స్ఫూర్తి మనందరికీ ఆచరణ యోగ్యం ఆయన సేవలు ఈ నియోజకవర్గం ప్రజలు మరువలేరని ప్రజల హృదయాల్లో మంచి స్థానాన్ని సంపాదించిన కుడిపూడి చిట్టి అబ్బాయి గారు సిరస్మరణీయులని మనమందరం ఆయన బాటలోనే పైనిద్దామని పలువురు వాపోయారు ఈ సందర్భంగా వైయస్సార్ సిపి అమలాపురం కోఆర్డినేటర్ తెలిపే శ్రీకాంత్ కుడిపూడి భరత్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ మరో ఎమ్మెల్సీ బొమ్మ ఇజ్రాయిల్ మాజీ ఎంపీ అనురాధ రాష్ట్ర వైఎస్సార్సీపీ ఆర్టిఐ జోన్ 2 అధ్యక్షులు కొల్లు త్రినాధ వర్మ అమలాపురం సిటీ అధ్యక్షులు బిలి నాని ఒంటెద్దు వెంకయ్య నాయుడు సెల్లు బోయిన పోయిన శ్రీనివాస్ అల్లవరం మండలం పార్టీ అధ్యక్షులు జడ్పిటిసి లు ఎంపిటీసీలు మాజీ పంచాయతీ ప్రెసిడెంట్ వైఎస్ఆర్సిపి రాష్ట్ర ,జిల్లా మండల నాయకుల గ్రామ కమిటీ అధ్యక్షులు కార్యకర్తలు అందరూ భారీ ఎత్తున పాల్గొని జయంతి వేడుకలు ఘనంగాజయప్రదం చేసినారు

## కోటేకల్‌లో జోరుగా టీడీపీ ఇంటింటి ప్రచారం- మాజీ ఎంపీపీ శంకరయ్య




**ఎమ్మిగనూరు, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని కోటేకల్ గ్రామంలో టీడీపీ ఆధ్వర్యంలో ఇంటింటి కార్యక్రమం జోరుగా సాగింది. మాజీ ఎంపీపీ శంకరయ్య ఆధ్వర్యంలో 164, 165, 166 బూత్‌ల పరిధిలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ శంకరయ్య మాట్లాడుతూ ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డా. బి.వి. జయనాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ తదితర పథకాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను కూడా వివరించారు.అలాగే గ్రామంలోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీల మేరకు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం 'సూపర్ సిక్స్' పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. టీడీపీ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా ఇంటింటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అహ్మద్ భాషా, రామంజి విలేజ్ సెక్రటరీ, గ్రామ అధ్యక్షుడు నాగయ్య, స్కూల్ చైర్మన్ పెద్దయ్యతో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్థానిక పోరుకు సిద్ధంకావాలి!.. ప్రతీకార్యకర్తకు బాధ్యత పెరగాలి!..

**ఐక్యమత్యమేమహాభలంగా భావించి స్థానిక పోరుకు సిద్ధంకావాలి!..**

**జనసేన పార్టీ అధ్యక్షులు ములకాల సాయికృష్ణ!..**




**వి.ఆర్.పురం,సెప్టెంబర్1(ప్రజాజ్యోతి ప్రతినిధి)**ప్రతీకార్యకర్తకు బాధ్యతపెరగాలని,ప్రతీ కార్యకర్తకు సమయస్ఫూర్తి, పటిష్టమైన కార్యాచరణ, కఠినమైన ప్రణాలికనుఅలవర్చుకోవాలని జనసేన పార్టీ అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, కోరారు.మంగళవారం ఒక ప్రైవేటు కార్యక్రమానికి హాజరైమాట్లాడుతూ జనసేన పార్టీబలోపేతం అనేదిమండల స్థాయిలో సమావేశాలు నిర్వహించడం ద్వారా రాదని ఏజెన్సీ గ్రామాల్లో కార్యకర్తలకు, ప్రజలకు సత్సంబంధాలు కలిగి ఉండాలని అప్పుడే పార్టీవృద్ధిలోకి వస్తుందని తెలిపారు.ప్రజలకు ఏంకావాలో? తెలుసుకొని ప్రజలతరపున మాట్లాడితే, పోరాడితే, సత్సంబంధాలు పెరిగి పార్టీ నిర్మాణం జరుగుతుందని ఆదిశగాసన్నద్ధం కావాలనిపిలుపునిచ్చారు.జనసేనపార్టీ కార్యాలయానికి ప్రజలకు మెరుగైనసంబంధాలు,మెరుగు పర్చుకుంటే,ప్రజలవెంట నాయకులుఅంటే మనం సేవచేస్తే,పార్టీబలోపేతంమౌతుందని,సూచించారు.స్థానిక పోరులో నిలిచే అభ్యర్థులు ముందుకురావాలని,ప్రజాదరణ ఉన్నవారికి మంచిరాజకీయ భవిష్యత్ ఉంటుందని తెలిపారు. రాబోవుఎన్నికల కోసంపటిష్టమైన కార్యాచరణ, అద్భుతమైనవ్యూహం, సర్దుబాటు కీలకమైన పాత్ర పోషిస్తుందని వివరించారు.గ్రామస్థాయిలో నాయకత్వం బలోపేతం చేస్తే మనంఊహించిన దానికంటే అద్భుతమైనఫలితాలు వస్తాయని, ఆదిశగా యువత ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఉపముఖ్యమంత్రి జనసేనపార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్, ఆశీస్సులు అండదండలు పుష్కలంగాఉంటాయని తెలిపారు.కార్యదీక్ష పట్టుదల,ఉంటే జనసేనపార్టీలో సముచితమైనస్థానంఉంటుందని చెప్పారు.జనసేనపార్టీకి మంచిభవిష్యత్తుఉందని సూచించారు.గ్రామస్థాయిలో ప్రజలతోమమేకమైవారిసమస్యలు పరిష్కరించాలని అప్పుడే ప్రజలుగుర్తిస్తారని,సూచించారు.కష్టపడే ప్రతీ కార్యకర్త నేడు కార్యకర్త రేపునాయకులుగా తయారయ్యేందుకు దోహాధపడుతుందని పేర్కొన్నారు. ఐక్యమత్యమే మహాభాలంగా భావించి స్థానిక పోరుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# వైసిపి మహిళ కార్యకర్త మృతికి నివాళులర్పించిన ఉమామహేశ్వర నాయుడు..





**మృతురాలి కుటుంబానికి రూ.10,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం...**

**కంబదూరు సెప్టెంబర్:1(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల కేంద్రానికి చెందిన వైసిపి మహిళ కార్యకర్త మరియమ్మ, అనారోగ్యంతో సోమవారం సాయంత్రం మృతి చెందింది. విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మదినేని ఉమామహేశ్వర నాయుడు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ములకనూరు తిమ్మ రాయుడు,మృతురాలి నివాసానికి చేరుకుని, ఆమె భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సాను భూతిని తెలియజేశారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులకు రూ.10,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అధైర్య పడకండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆమె కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బూత్ విభాగం కార్యదర్శి నీలి శంకరప్ప, జిల్లా రైతు విభాగం కార్యదర్శి అండేపల్లి రామాంజనేయులు, భీమేష్, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు దాదు, టౌన్ కన్వీనర్ వడ్డే వెంకటప్ప, మండల ప్రధాన కార్య దర్శి మల్లూరి వెంకటేశులు, బేల్దారు హనుమంతు నాయుడు, శివ ప్రసాద్, రాజు, రవి, ఒంటా రెడ్డిపల్లి, వెంకటేశులు వెంకటేశులు, దినకర, మారుతి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలకు పూర్వ వైభవం తీసుకువస్తాం





**ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జుత్తుగ నాగరాజు.**

**పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 1** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో గ్రంథాలయాలకు పూర్వ వైభవం తీసుకువస్తామని గ్రంథాలయాలు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉందని గ్రంథాలయ సంస్థ చైర్మన్ జుత్తుగ నాగరాజు అన్నారు. పోడూరు మండలంలోని జిన్నూరు శాఖా గ్రంథాలయాన్ని బుధవారం ఆయన సందర్శించారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పెన్మెత్స సూర్యనారాయణ రాజు (సూరిబాబు )ఉపాధ్యక్షులు బూడి కృష్ణ ఏఎంసీ వైస్ చైర్మన్ దాసరి రత్నరాజు నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు పాలవలస తులసిరావు అభివృద్ధి కమిటీ సభ్యులు ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. గ్రంథాలయంలోని అన్ని విభాగాలను సందర్శించిన ఆయన గ్రంథాలయ రికార్డులను పరిశీలించారు. గ్రంథాలయ పాలకురాలు బత్తుల జోగారత్నం ఇచ్చిన వార్షిక నివేదికను చూశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పాలకొల్లు నియోజకవర్గం లోని జిన్నూరు శాఖా గ్రంథాలయం అభివృద్ధిలోనూ పనితీరులోను సంతృప్తి కరంగా ఉందన్నారు. ఇందుకు సహకరిస్తున్న గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులను చైర్మన్ నాగరాజు అభినందించారు. జిల్లాలోని ప్రతి గ్రంథాలయాన్ని సందర్శిస్తున్నామని ఉన్న సమస్యలను ఇబ్బందులను గుర్తించి వరుస వెంబడి పరిష్కరిస్తున్నామన్నారు. గ్రంథాలయాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ల పూర్తి సహకారం తీసుకుంటున్నామని అన్నారు వచ్చే డీఎస్సీ లో పోస్టుల భర్తీతో పాటు 100 గ్రంథాలయ పోస్టులు భర్తీ చెయ్యటం జరుగుతుందని ఈ మేరకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారిని కోరడం జరిగిందన్నారు. పాలకొల్లులో శాఖా గ్రంథాలయం స్వంత భవనం నిర్మాణానికి స్థల సేకరణకు రాష్ట్ర మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకువచ్చి మంత్రి వర్యులను కలిసి మాట్లాడటం జరిగిందన్నారు. నరసాపురంలో శాఖా గ్రంథాలయానికి భవనం నిర్మాణానికి స్థానిక శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ శంకుస్థాపన చేశారన్నారు. గ్రంథాలయాలకు అనుబంధంగా ఉన్న పుస్తక పంపిణీ కేంద్రాలలో నిర్వాహకుల పోస్టులు భర్తీ చేసే ఆలోచన లేదని పని చేయని పుస్తక పంపిణీ కేంద్రాలలోని పుస్తక పంపిణీ కేంద్ర నిర్వాహకులను గ్రంథాలయాలలో అవసరమైన చోట నియమించటం జరుగుతుందని అన్నారు. శాఖా గ్రంథాలయం కొత్త భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు గత వైసిపి ప్రభుత్వం గ్రంథాలయ వ్యవస్థను పట్టించుకోలేదన్నారు. గ్రంథాలయాల కు పుస్తకాలు కొనుగోలు నిలిచిపోయిందని అన్నారు ప్రస్తుతం గ్రంథాలయాలకు కావలసిన పుస్తకాలని కొనుగోలు చేయడం జరుగుతున్నది అన్నారు గ్రంథాలయానికి మున్సిపాలిటీలనుండి పంచాయతీల నుండి రావాల్సిన సెస్ బకాయిలు వసూళ్లకు జిల్లా కలెక్టర్ తో కలిసి మున్సిపల్ కమిషనర్లతో ఆన్ లైన్ సమావేశం జరిగిందని సెస్ వసూళ్లకు అందరూ సహకరించాలని కోరామన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థకు రూ.30 కోట్లు బకాయిలు ఉండగా తాము చైర్మన్ పదవిలోకి వచ్చిన తర్వాత ఆరు కోట్ల వరకు వసూలు చేసినట్లు తెలిపారు. గ్రందాలయ అభివృద్ధికి స్థానిక దాతలు సహకారం అవసరమని చైర్మన్ జుత్తిక నాగరాజు పేర్కొన్నారు. గ్రంథాలయాల అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతున్న అభివృద్ధి కమిటీ సభ్యులను, రిటైర్డ్ ఉద్యోగులను దాతలకు అభినందిస్తున్నా మన్నారు. అనంతరం గ్రంథాలయ సంస్థ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రంథాలయ పాలకురాలు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగరాజును సత్కరించారు గ్రంథాలయంలో ఇటీవల జరిగిన అభివృద్ధి పనులను చైర్మన్ తిలకించగా వారు వివరించారు. స్థానిక దాత పెన్మెత్స ధర్మరాజు విరాళంతో గ్రంథాలయం భవనం పైన నిర్మిస్తున్న రేకుల షెడ్డు ను చైర్మన్ పరిశీలించి దాతను అభినందించారు. అభివృద్ధి కమిటీ కార్యదర్శి తాళా బత్తుల వెంకటేశ్వరరావు సహాయ కార్యదర్శి ఆచంట సాయిరాం సభ్యులు వల్లూరి నాగవరప్రసాద్ కేసరపల్లి జయరాజు చింతపల్లి శ్రీనివాస్ చివటపు సతీష్, బొర్రా మణికంఠ వేడంగి బి డి సి కొట్టి రామం వాలంటీర్ బండారు వెంకటరమణ సిబ్బంది ప్రసాద్ జనసేన నాయకులు గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగరాజు వెంట ఉన్నారు.

# దళిత భూములకు రక్షణ లేకపోతే పోరాటాలు తప్పవు

**: ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి చిన్న సుబ్బారావు**



**గుంతకల్లు సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి):** దళిత భూములకు రక్షణ లేకపోతే పోరాటాలు తప్పవు అని ఎమ్మార్పీఎస్ అనంతపురం జిల్లా ఇన్చార్జి ముమ్మిడి వరపు చిన్న సుబ్బారావు మాదిగ, మాజీ జిల్లా అధ్యక్షులు హరిగోపాల్ మాదిగ అన్నారు. గుంతకల్లు మండలంలో కసాపురం గ్రామ పొలం సర్వేనెంబర్ 447-ఏ లో 1:20 సెంట్లు ఎకరాల భూమిని కసాపురం గ్రామ నివాసి అయిన మాదిగ జానయ్య సంబంధించిన 50 సంవత్సరాలుగా సాగు లో ఉన్న భూమిని బీసీ కులానికి చెందిన పూల ప్రకాష్ మరియు సయ్యద్ భాష ఇద్దరు వ్యక్తులు ఆక్రమించుకొని దౌర్జనంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న విషయం తెలుసుకొని గతం లో పలుమార్లు విజ్ఞప్తి ద్వారా తెలియజేయడం జరిగింది. అయినా పట్టించు కోకపోవడంతో మంగళవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు జానయ్య కుటుంబానికి న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బాధితుల పక్షాన ధర్నా చేపట్టడం జరిగింది. తాసిల్దార్ రమాదేవి స్పందించి త్వరలో జానయ్య భూమిని ఆక్రమించుకున్న వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వారి భూమిని విడిపించి పట్టాదారు పాసుపుస్తకాలు జానయ్యకు మంజూరు చేసి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ పి సీనియర్ నాయకులు నరసింహ మాదిగ, గుంతకల్లు ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు రాజు మాదిగ, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు బాలాంజనేయులు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంజునాథ మాదిగ, కసాపురం గ్రామ అధ్యక్షుడు మోహన్ మాదిగ, ఉపాధ్యక్షులు రమేష్ మాదిగ, కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎమ్మెస్ పి కన్వీనర్ మందలపల్లి రాయుడు మాదిగ, ఎమ్మార్పీఎస్ రాయదుర్గం తాలూకా అధ్యక్షులు గలగల శీను మాదిగ, రాయదుర్గం నియోజకవర్గ ఇన్చార్జి సవారప్ప మాదిగ, కళ్యాణదుర్గం ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మాదిగ, కళ్యాణదుర్గం సీనియర్ నాయకులు గోవిందప్ప మాదిగ, కళ్యాణదుర్గం ఎంఎస్పి ప్రధాన కార్యదర్శి అపిలేపల్లి వన్నూరు స్వామి మాదిగ, రాయదుర్గం నియోజకవర్గం నాయకులు యువసేన నాయకులు నందీష్ మాదిగ, బాధితులు గ్రామ యువకులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమన్వయంతోనే తల్లికి వందనం సత్ఫలితాలు



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి)** స్థానిక పురపాలక సంఘం పరిధిలో "తల్లికి వందనం" పథకం అమలు తీరుపై మంగళవారం మున్సిపల్ కమిషనర్ ఎం. కృష్ణ అధ్యక్షతన ఒక ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పథకం పురోగతిని, లబ్ధిదారుల వివరాలను నిశితంగా పరిశీలించారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. పథకం సత్ఫలితాలను అర్హులైన అందరికీ చేరవేసేందుకు సంబంధిత సిబ్బంది అంతా పరస్పర సమన్వయంతో పనిచేయాలని, నిర్దేశిత గడువులోగా పనులన్నీ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో మున్సిపల్ మేనేజర్ బి. హరినాథ్‌తో పాటు పురపాలక సంఘ సచివాలయ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## డయాలసిస్ పేసెంట్ కు!..అత్యవసర పరిస్థితుల్లో కూటమిప్రభుత్వంఅండగా నిలిసింది!..

**ఐ.టి.డి.పి,కన్వీనర్ ఆకోజ్ భాగ్యలక్ష్మి!..**




**వి.ఆర్.పురం,సెప్టెంబర్1(ప్రజాజ్యోతి ప్రతినిధి)**డయాలసిస్ పేసెంట్ కు,అత్యవసర పరిస్థితుల్లో పెన్షన్ మంజూరు చేసినఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందని,ఆకోజ్ భాగ్యలక్ష్మి, స్పష్టంచేశారు. మంగళవారం,కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, రంపచోడవరం నియోజకవర్గ శాసన సభ్యురాలు మరియు ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి,ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు ఆధ్వర్యంలో పెన్షన్ అందించడం జరిగిందని తెలిపారు. వివరాల్లోకి వెళ్తే,వరరామచంద్రాపురం మండలం,రామవరం పంచాయతీ శబరిరాయిగూడెం, గ్రామంలో దారా కామేశ్వరావు, డయాలసిస్ పేషేంట్ కావడం వలన కూటమి ప్రభుత్వం కొత్తగా పెన్షన్ మంజూరు కావడం జరిగిందని, పెన్షన్ 10,000/- పదివేలరూపాయలు పంచాయతీలోని,తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గరుండినగదు ఇప్పించడం జరిగిందని పేర్కొన్నారు. ఇటువంటిఅనారోగ్యపరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం తమకు అండగా ఉన్నందుకు వారి కుటుంబసభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మండల ఐ.టీ.డీ.పీ, కన్వీనర్ ఆకోజు భాగ్యలక్ష్మి,గ్రామశాఖ అధ్యక్షులు గొర్రె సీతారాములు,కార్యదర్శి కూర బ్రహ్మయ్య, యూనిట్ కో కన్వీనర్ గొర్రె వెంకటేశ్వర్లు,బూత్ ఇంచార్జ్ ఆకోజురంగాచారి, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద వ్యక్తులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీసుల విస్తృత గస్తీ**

**అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే 112కు సమాచారం ఇవ్వండి**

**-- ఎస్సై దిలీప్ కుమార్ గురజాల**




**హొళగుంద, సెప్టెంబర్ 01, ప్రజా జ్యోతి న్యూస్-** ఎక్సైజ్, పోలీసు అధికారులమంటూ గ్రామీణ ప్రజలనే లక్ష్యంగా చేసుకొని వారి వద్ద ఉన్న నగదు, బంగారం, తదితర విలువైన వస్తువులను దారిదోపిడి చేస్తున్న ముఠా తిరుగుతున్నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండి అనుమానస్పద వ్యక్తులు, అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని అదేవి ధంగా ఎక్కడైనా అనుమా నాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసు హెల్ప్ లైన్ 112 సమాచారం అందించాలని హోళగుంద ఎస్ఐ దిలీప్ కుమార్ గురజాల తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆస్తి, ప్రాణాలకు భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రత్యేక చర్యలు చేపట్టామని,గ్రామీణ ప్రాంతాల్లో దొంగతనాలు, నేరాలను అరికట్టేందుకు నిరంతరం నిఘా కొనసాగిస్తూ, రాత్రి వేళల్లో గస్తీని ముమ్మరం చేస్తున్నామని ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలని ఎస్సై దిలీప్ కుమార్ గురజాల సూచించారు. ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నట్లు గుర్తించినా, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా ఎవరైనా వ్యవహరించినా వెంటనే పోలీస్ హెల్ప్‌లైన్ 112కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ప్రజలు తమ ఇళ్ల వద్ద భద్రతా చర్యలు పాటించాలని, రాత్రి వేళల్లో అపరిచిత వ్యక్తులు లేదా అనుమానాస్పద కదలికలు కనిపిస్తే స్వయంగా వారిని ఎదుర్కోకుండా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. గ్రామాల్లో ప్రజలు సమూహాలుగా అప్రమత్తంగా ఉండటంతో పాటు, పోలీసుల రాత్రి గస్తీకి సహకరించాలని అధికారులు కోరారు.ప్రజల భద్రతే పోలీసుల బాధ్యత అనీ,నేరాల నియంత్రణలో ప్రజల సహకారం ఎంతో కీలకం అని పోలీసు అధికారులు పేర్కొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో పెన్షన్ల పంపిణీ



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి)** బద్వేల్ పురపాలక సంఘం పరిధిలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యం. కృష్ణ మరియు మునిసిపల్ మేనేజర్ బి. హరనాథ్ గారు పాల్గొని పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ అందుతున్న తీరును పరిశీలించారు. లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పెన్షన్ పంపిణీ చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.

## మధ్యాహ్న భోజన ఏజెన్సీకి నోటిఫికేషన్

**అర్హత కలిగిన పొదుపు లక్ష్మి గ్రూపులు దరఖాస్తు చేసుకోవాలి**

**సెప్టెంబర్ 5 వరకు దరఖాస్తుల స్వీకరణ**

**విద్యాధికారులు**

**హొళగుంద, సెప్టెంబర్ 1, ప్రజా జ్యోతి న్యూస్**–హొళగుంద మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద నాణ్యమైన, పరిశుభ్రమైన, రుచికరమైన భోజనం అందించేందుకు కొత్త భోజన ఏజెన్సీని ఎంపిక చేయనున్నట్లు మండల త్రిసభ్య కమిటీ ప్రకటించింది. ఈ మేరకు అర్హత కలిగిన పొదుపు లక్ష్మి గ్రూపుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు విద్యాధికారులు తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ బాధ్యతలు చేపట్టేందుకు ఆసక్తి ఉన్న వారు తప్పనిసరిగా పొదుపు లక్ష్మి గ్రూపు సభ్యులై ఉండాలని కమిటీ స్పష్టం చేసింది. ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాలను పాటిస్తూ విద్యార్థులకు నిర్ణీత సమయంలో నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనం అందించగల సామర్థ్యం, ఆసక్తి ఉన్న గ్రూపు సభ్యులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది. అర్హత కలిగిన ఆసక్తిగల పొదుపు లక్ష్మి గ్రూపు సభ్యులు తమ పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తులను సెప్టెంబర్ 5, 2026లోపు హొళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమర్పించాలని సూచించారు. దరఖాస్తుతో పాటు గ్రూపు పేరు, సభ్యుల వివరాలు, పొదుపు లక్ష్మి గ్రూపు సభ్యత్వానికి సంబంధించిన వివరాలు, పథకం నిర్వహణకు అవసరమైన ఇతర సంబంధిత పత్రాలు, వివరాలను సమర్పించాల్సి ఉంటుంది. అందిన దరఖాస్తులను ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం పరిశీలించి, విద్యార్థుల ప్రయోజనాలను ప్రధానంగా పరిగణనలోకి తీసుకొని అర్హత కలిగిన ఏజెన్సీని ఎంపిక చేస్తామని మండల త్రిసభ్య కమిటీ పేర్కొంది. ఎంపిక ప్రక్రియకు సంబంధించి మండల త్రిసభ్య కమిటీ నిర్ణయమే తుది నిర్ణయంగా ఉంటుందని వెల్లడించారు.

## ఈరన్న స్వామి హుండీ ఆదాయం ఒక కోట్టి నలభై ఒక లక్ష రూపాయలు ఆదాయం




**కౌతాళం, సెప్టెంబర్ 01 ప్రజా జ్యోతి** కౌతాళం మండల పరిధిలోనే ఉరుకుంద గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహ ఈరన్న స్వామి ఆలయం నందు మంగళవారం రోజున హుండీ లెక్కించారు. అందులో నగదు 1,41,05,560/-రూపాయలు వచ్చిందని అలాగే యుఎస్ఏ 8 డాలర్స్ బంగారం 16గ్రాములు 980 మిల్లి గ్రాములు ,వెండి 25 కేజీలు 300గ్రాములు 2026 శ్రావణమాసం ఉత్సవాల సందర్భముగా స్వామివారి హుండీ లెక్కింపు కార్యక్రమం దేవస్థానం డిప్యూటీ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి శ్రీమతి కె.వాణి ఆధ్వర్యంలో మరియు పాలకమండలి సభ్యులు ఆధ్వర్యంలో జరిగినది.ఈ కార్యక్రమంలో హుండీ పర్యవేక్షణ అధికారి కె.కమలాకర్ 1 ఫస్ట్ గ్రేడ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,కర్నూల్, దేవస్థాన పర్యవేక్షకులు మరియు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఇండియన్ బ్యాంక్ ఆదోని సిబ్బంది మరియు శ్రీ భ్రమరాంభ సేవాసమితి ఆదోని వారు పాల్గొనియున్నారు.




నింగి నుండి నిఘా... చెన్నూరు లో గంజాయి, నిషేధిత మత్తు పదార్థాలు సేవించే వారిపై, అసాంఘిక కార్యకలాపాలపై అనుమానిత ప్రాంతాలపై స్పెషల్ పార్టీలతో, అత్యాధునిక డ్రోన్ కెమెరాల నిఘా తో కొనసాగుతున్న దాడుల స్పెషల్ డ్రైవ్ మంగళవారం చెన్నూరు పరిధిలో చాంద్ బాషా ఆధ్వర్యం లో లక్ష్మి నగర్, సరస్వతి నగర్, పవర్ ఫ్యాక్టరీ, కొండపేట బ్రిడ్జ్ చుట్టూ ప్రక్కల తదితర జనసంచారం లేని ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచడం ద్వారా అనుమానితులను గుర్తించే చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్.పి శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ గారి ఆదేశాలతో నిరంతరం చెన్నూరు లోని అనుమానిత ప్రాంతాలను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జల్లెడ పట్టడం జరుగుతుందని చెన్నూరు చాంద్ బాషా తెలిపారు. ప్రజలు గంజాయి, ఇతర నిషేధిత మత్తు పదార్థాలు సంబంధించిన సమాచారాన్ని ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు తెలియచేయాలని చెన్నూరు సీఐ గారు సూచించారు. సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. దాడుల్లో స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ గుంతకల్లు మండల అధ్యక్షులుగా మంజునాథ్ మాదిగ ఎన్నిక



**గుంతకల్లు సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి):** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మంగళవారం పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నగర్ నందు గుంతకల్లు మండల కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనంతపురం జిల్లా ఇంచార్జ్ ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు మాదిగ పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ బలోపేతానికి నూతన మండల కమిటీల నిర్మాణ ప్రక్రియలో భాగంగా మంగళవారం పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నగర్ నందు మండల కమిటీ సమావేశం నిర్వహించడం జరిగిందని, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పోరాటం గురించి ఎమ్మార్పీ ఎస్ సాధించిన విజయాల గురించి భవిష్యత్తులో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరిగే పోరాటం గురించి, చదువు యొక్క ఆవశ్యకత గురించి వివరించడం జరిగింది. అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గుంతకల్లు మండల అధ్యక్షులు డి. మంజునాథ్ మాదిగ, ఉపాధ్యక్షులు వీరేష్ మాదిగ, అధికార ప్రతినిధి నాగరాజు మాదిగ, ప్రధాన కార్యదర్శి జయరాం మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేంద్ర మాదిగ, కార్యదర్శి సుదీప్ కుమార్ మాదిగ, ప్రచార కార్యదర్శి మోహన్ మాదిగ లను ఎన్నుకోవడం జరిగింది. గుంతకల్లు పట్టణ అధ్యక్షుడిగా ఎస్. డేవిడ్ మాదిగ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు హరి గోపాల్ మాదిగ, ఎంఎస్పి సీనియర్ నాయకులు నరసింహులు మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు రాజు మాదిగ, ఎంఎస్పి మండల అధ్యక్షులు బాల ఆంజనేయులు, రమేష్ మాదిగ మరియు ఎంఆర్పిఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గర్భిణీ మహిళలకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ



**పిఠాపురం (ప్రజా జ్యోతి)** గర్భిణీ మహిళల ఆరోగ్యం, పోషకాహారానికి ప్రాధాన్యతనిస్తూ కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గంలో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ చొరవతో, ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే కొణిదెల పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

**గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్.**

అందిస్తున్న రూ.1 కోటి సి ఎస్ అర్ సహాయంతో కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 2,210 మంది గర్భిణీ మహిళలకు న్యూట్రిషన్ కిట్లు అందించనున్నారు. ఇందులో పిఠాపురం నియోజకవర్గానికి చెందిన 1,500 మంది గర్భిణీ మహిళలు లబ్ధి పొందనున్నారు. ఇందులో భాగంగా పి. రాయవరం గ్రామానికి చెందిన 13 మంది గర్భిణీ మహిళలకు మంగళవారం పి. రాయవరం గ్రామ సచివాలయంలో న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పి. రాయవరం గ్రామ జనసేన పార్టీ ఇంచార్జ్ మాదేపల్లి పద్మావతి , పి. రాయవరం నీటి సంఘం అధ్యక్షులు కారపురెడ్డి కృష్ణ పి. రాయవరం జనసేన పార్టీ నాయకులు కారపురెడ్డి వెంకటేష్ పాల్గొని గర్భిణీ మహిళలకు న్యూట్రిషన్ కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా పిఠాపురం నియోజకవర్గ సోదరీమణులకు అన్నగా అండగా ఉంటూ, వారి ఆరోగ్యం, సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలను కొనసాగిస్తామని ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వార్డు ఇంచార్జిలు, బూత్ ఇంచార్జిలు, జనసైనికులు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సందడిగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**– భారీ బైక్ ర్యాలీతో జనసేన శ్రేణుల హంగామా**



**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండలం లోలుగు గ్రామంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పిసిని చంద్రమోహన్,నియోజకవర్గ ఇంచార్జి పేడాడ రామ్మోహన్ సమక్షంలో లోలుగు యూత్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు నడుమ ఈ వేడుకలు సందడిగా జరిగాయి. ఈ సందర్భంగా భారీ బైక్ ర్యాలీ,రక్త దాన శిభిరం నిర్వహించి కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్‌కు ముందుగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 50 మంది స్వయంగా పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం పిసిని చంద్రమోహన్ మాట్లాడుతూ నీతి,నిజాయితీ ,నిబద్ధత కలిగిన నాయకుడు పవన్ కళ్యాణ్ సెప్టెంబర్ 2న జన్మదినం సందర్భంగా ఎల్.ఈ.డి ద్వారా యువజన విభాగాన్ని ఆవిష్కరించే కార్యక్రమాన్ని వేలాది మంది వీక్షించనున్నారని తెలిపారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో అన్ని పంచాయతీలు అభివృద్ధి బాట పట్టాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి జనసేన శ్రేణులు నిరంతరం కృషి చేస్తాయని చంద్రమోహన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కోరుకొండ మల్లేశ్వర రావు ,జిల్లా సంయుక్త కార్యదర్శి కొంచాడ చిన్నం నాయుడు ,మండల పార్టీ అధ్యక్షులు ఎరకల రమణ, కొంచాడ సూర్య, ఇప్పిలి సన్యాసిరావు,గార బాబురావు, లోలుగు జనసేన పార్టీ సీనియర్ నాయుకులు లోలుగు సురేష్, లోలుగు కామరాజు , లొట్ల చైతన్య, లొట్ల మనోజ్, మజ్జి సన్నిబాబు, లొట్టి సూరిబాబు,చూళ్ల రాంబాబు,పిసిని సతీష్,జరజాపు శ్రీరామ్, చూళ్ల రాంబాబు,లోలుగు ఈశ్వరరావు, పొట్నూరు సంతోష్,లొట్టి క్రిష్ణ,మజ్జి తెజేశ్వర్ రావు, లోట్ల మోహన్,జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## డయాలసిస్ పేషేంట్లకు అండగా ఎన్టీఆర్ భరోసా.



**ఆలమూరు సెప్టెంబర్ 1(ప్రజాజ్యోతి):** డయాలసిస్ పేషేంట్లకు అండగా ఎన్టీఆర్ భరోసా నిలుస్తుందని పలువురు కూటమి నాయకులు కొనియాడారు. మండలంలోని జొన్నాడ గ్రామానికి చెందిన దవులూరి అప్పారావు గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ డయాలసిస్ చేయించుకుంటున్నారు. అర్హతను బట్టి పింఛను మంజూరి కావడంతో మంగళవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా రూ.10 వేలు పేషెంట్ అప్పారావు చేతికి కూటమి నాయకులు అందజేసి, కూటమి ప్రభుత్వం బాధిత కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాడి శ్రీనివాస్ రెడ్డి (బట్టి శ్రీను),నామాల సూరిబాబు, అయినవిల్లి సత్తిబాబు గౌడ్, చింతలపూడి శ్రీనివాస్, మల్లిడి సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాపై నిరంతర నిఘా ఉండాలి

**--జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**



**నందవరం, సెప్టెంబర్ 1 (ప్రజాజ్యోతి):** ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు నిరంతర నిఘా, పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి గనుల శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం నందవరం మండలంలోని గంగవరం, జోహరాపురం ఇసుక రీచ్‌లను కలెక్టర్ పరిశీలించారు.ఇసుక రీచ్‌ల నుంచి బిల్లులు లేకుండా ఇసుక తరలిస్తున్నారన్న ఆరోపణల నేపథ్యంలో ప్రతి డిస్పాచ్‌ను ప్రత్యేకంగా ధృవీకరించాలని సూచించారు. రోజువారీగా జరిగే ఇసుక రవాణాపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని గనుల శాఖ డీడీని ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రవాణా చేస్తున్నట్లు తేలితే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆదోని ఆర్డీఓ అరుణ దేవి, మైనింగ్ శాఖ డీడీ నాగిని, తహసీల్దార్ వాహబ్, ఎంపీడీఓ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## డోన్ ( ఏపీజెఎసి) ఉద్యోగస్తులు నిరసన,



**డోన్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 1** నంద్యాల జిల్లా డోన్ టౌన్ లో పీఆర్సీ, ఐఆర్‌తో పాటు పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ డోన్ ఎమ్మార్వో కార్యాలయం ఎదుట మంగళవారం ఉద్యోగులు అందరూ కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఏపీజెఏసి సెక్రటరీ ఆర్ఐ మస్తాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసనలో వీఆర్వోలు, ( ఉద్యోగులు) తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేదా. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 5వ తేదీ వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవుతామని, డిమాండ్ల పరిష్కారం కోసం సెప్టెంబర్ 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకు కలెక్టరేట్, ఆర్డీఓ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి, పీఆర్సీ, ఐఆర్, పెండింగ్ డీఏలను త్వరలోనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డోన్ ఆర్ ఐ మస్తాన్, విఆర్ఆర్ఓ లుకృష్ణమూర్తి, గోవిందు, ఖాజ, మహానంది, హనుమంతు,యూనిస్, వెంకటరాముడు, రామాంజనేయులు, మధు మహేష్, తిమ్మప్ప ,సీనియర్ అసిస్టెంట్ ఉపేంద్ర, హరీష్, పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకొని లక్ష్య సాధన దిశగా కృషి చేయాలి

### చదువే పేదరికాన్ని అధిగమించి, జీవితాలను మార్చే శక్తివంతమైన సాధనం

### సాంకేతికతను సద్వినియోగం చేసుకొని జ్ఞానం, నైపుణ్యాలను పెంపొందించుకోవాలి జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి





**నందవరం , సెప్టెంబర్ 01(ప్రజా జ్యోతి ):** పదో తరగతి విద్యార్థులు ప్రస్తుత సమయాన్ని ఏమాత్రం వృథా చేయకుండా చదువుపై పూర్తి దృష్టి సారించి, ధైర్యం, పట్టుదల, క్రమశిక్షణతో లక్ష్య సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి సూచించారు.నందవరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, పదో తరగతి విద్యార్థులతో ముచ్చటించి వారికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీవితంలో ప్రతి ఒక్కరికీ సమస్యలు, కష్టాలు ఎదురవుతాయని, వాటికి భయపడకుండా ధైర్యంగా ముందుకు సాగాలని అన్నారు. పేదరికం, ఆరోగ్య సమస్యలు, ఇతర ప్రతికూల పరిస్థితులను అధిగమించి ఉన్నత స్థానాలకు చేరుకున్న వారు అనేక మంది ఉన్నారని పేర్కొన్నారు. పదో తరగతి విద్యార్థుల జీవితంలో అత్యంత కీలకమైన దశ అని, ఈ దశలో సాధించే ఫలితాలు భవిష్యత్ విద్యా, ఉద్యోగ అవకాశాలకు ఉపయోగపడతాయని తెలిపారు. ఇంటర్మీడియట్, డిగ్రీ వంటి ఉన్నత విద్యను పూర్తి చేసి, ముందుగా తమ కాళ్లపై తాము నిలబడే స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. పిల్లల చదువు ద్వారానే కుటుంబ ఆర్థిక పరిస్థితులను మార్చే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఉద్యోగాల కోసం పోటీ తీవ్రంగా పెరిగిన నేపథ్యంలో ఆసక్తితో, ప్రణాళికాబద్ధంగా కష్టపడాలని సూచించారు. స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని, క్రమశిక్షణతో చదువుతూ రేపటి పనిని నేటికే పూర్తి చేసే అలవాటు చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి అత్యున్నత స్థానాలకు చేరుకున్న వారిని ఆదర్శంగా తీసుకొని, అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం సాంకేతికత ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న జ్ఞానం విద్యార్థులకు అందుబాటులో ఉందని, మొబైల్ ఫోన్లను కేవలం వినోదం కోసమే కాకుండా సందేహాల నివృత్తి, కొత్త విషయాల అధ్యయనం, భాషల అభ్యాసం వంటి విద్యా అవసరాలకు ఉపయోగించుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులను సందేహాలు అడిగి నివృత్తి చేసుకోవడంతో పాటు, డిజిటల్ విద్యా వనరులు, కృత్రిమ మేధస్సు ఆధారిత సాధనాలను బాధ్యతాయుతంగా వినియోగించాలని తెలిపారు. విద్యార్థులు అందరితో స్నేహపూర్వకంగా మెలగాలని, ద్వేషం, ఈర్ష్య, అసూయ వంటి భావాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా నిరాశ చెందకుండా ధైర్యం, దృఢ సంకల్పంతో వాటిని అధిగమించాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థులు ప్రస్తావించిన తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.. “మీ జీవితాన్ని మార్చే శక్తి మీలోనే ఉంది. ధైర్యం, పట్టుదల, క్రమశిక్షణతో కష్టపడి చదివితే మీ భవిష్యత్తుతో పాటు మీ జీవితాలను కూడా మార్చగలుగుతారు” అని జిల్లా కలెక్టర్ విద్యార్థులకు స్ఫూర్తిదాయక సందేశం ఇచ్చారు.మరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టి, విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు.ఇంట్లో తల్లిదండ్రులు బాల్యవివాహాలు చేయాలని ప్రయత్నించినట్లయితే వెంటనే సంబంధిత ఉపాధ్యాయులకు సమాచారం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ విద్యార్థినులకు సూచించారు. ఆడపిల్లలు ఉన్నత విద్యను అభ్యసించి, ఆర్థికంగా స్వావలంబన సాధించి తమ కాళ్లపై తాము నిలబడిన తర్వాతే వివాహం గురించి ఆలోచించాలని కలెక్టర్ సూచించారు. బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు సంబంధించిన అసెస్‌మెంట్ పుస్తకాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి, వారి విద్యా ప్రగతి మరియు అభ్యసన స్థాయిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అరుణ దేవి, సమగ్ర శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ లోకరాజు, తహశీల్దార్ అబ్దుల్ వహెబ్, ఎంపీడీవో పుల్లయ్య,

# పేదల సంక్షేమమే లక్ష్యం.... ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం..!





### 49 మంది సి ఎం సహాయనిధి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

**ఆలూరు, హోళగుంద, సెప్టెంబర్ 01,ప్రజా జ్యోతి న్యూస్ –** ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కూటమి ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి తెలిపారు. మంగళవారం ఆలూరు టీడీపీ కార్యాలయంలో 49 మంది సి ఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు ఆమె చేతుల మీదుగా సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.అనారోగ్యంతో పాటు వివిధ వైద్య ఖర్చులతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వైకుంఠం జ్యోతి పేర్కొన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా అత్యధిక మొత్తంలో సి ఎం రిలీఫ్ ఫండ్ సహాయం పొందిన లబ్ధిదారుల్లో నగరడోన రాజశేఖర్‌కు రూ.1,56,127, చింతకుంట డోనప్పకు రూ.1,46,360, నగరూరు రవి కుమార్‌కు రూ.1,38,377 చొప్పున చెక్కులు అందజేశారు.మొత్తం 49 మంది లబ్ధిదారులకు చెక్కులు అందడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. ఆపద సమయంలో ఆర్థిక సహాయం అందించిన కూటమి ప్రభుత్వానికి, వైకుంఠం జ్యోతికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు,లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొంచాడలో ‘అభయం’ కార్యక్రమం





**– మహిళలు, యువత భద్రత,ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించిన సి. ఐ సన్యాసి నాయుడు , ఎస్. ఐ రాజేష్**

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండలం కొంచాడ గ్రామంలో ఆమదాలవలస సీఐ సన్యాసి నాయుడు, పొందూరు ఎస్ఐ రాజేష్ ఆధ్వర్యంలో ‘అభయం’ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, యువత భద్రత, సైబర్ నేరాల నివారణ, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు,ట్రాఫిక్ నియమాలు తదితర అంశాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీఐ సన్యాసి నాయుడు మాట్లాడుతూ మహిళలు, బాలికలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. మహిళల భద్రతకు పోలీసు శాఖ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ఎవరైనా వేధింపులకు గురిచేస్తే వెంటనే పోలీసులను ఆశ్రయించాలని తెలిపారు. సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులకు బ్యాంకు వివరాలు, ఓటీపీ, వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వకూడదని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,ప్రమాద సమయంలో హెల్మెట్ వజ్రాయుధంలా పనిచేస్తుందన్నారు. అనంతరం ఎస్సై రాజేష్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల భవిష్యత్తు నాశనమవుతుందని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు, అక్రమ రవాణా లేదా నేరాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల సహకారంతోనే నేరాలను సమర్థవంతంగా అరికట్టగలమని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలను ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలన్నారు. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం సంబంధిత పత్రాలను వెంట తీసుకురావడం వంటి ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య సిబ్బందిని ఇతర పనులకు మళ్లించవద్దు సీఐటీయూ వినతి



**బద్వేలు స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి)**పారిశుద్ధ్య కార్మికులుగా నమోదై, వేతనాలు పొందుతూ ఇతర విభాగాల్లో పనిచేస్తున్న వారిని తిరిగి పారిశుద్ధ్య పనులకే కేటాయించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆర్డీవో, మున్సిపల్ ప్రత్యేక అధికారి, కమిషనర్‌కు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షులు కె. శ్రీనివాసులు మాట్లాడుతూ.. కొందరు పారిశుద్ధ్య కార్మికులు ఇతర పనుల్లో ఉండటంతో వీధుల శుభ్రత, చెత్త సేకరణ, డ్రైనేజీ శుభ్రత వంటి పనులకు సిబ్బంది కొరత ఏర్పడిందన్నారు. దీంతో మిగిలిన కార్మికులపై అదనపు పనిభారం పడుతోందన్నారు.పారిశుద్ధ్య విభాగంలో నమోదైన ప్రతి కార్మికుడు ఏ హోదాలో నియమితులయ్యారు, ఎక్కడ పనిచేస్తున్నారు, ఏ వేతనం పొందుతున్నారనే అంశాలపై పూర్తిస్థాయిలో సమీక్షించాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా ఇతర విధుల్లో ఉన్నవారిని గుర్తించి తిరిగి పారిశుద్ధ్య పనులకు కేటాయించాలన్నారు. పారిశుద్ధ్యం అనేది ప్రజారోగ్యానికి సంబంధించిన అంశమని, అందుబాటులో ఉన్న సిబ్బందిని పూర్తిస్థాయిలో వినియోగించి ప్రతి వార్డుకు తగినంత మందిని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కో-కన్వీనర్ పి.సి. కొండయ్య, యూనియన్ అధ్యక్షులు ఎన్. సత్యరాజు, కార్యనిర్వాహక అధ్యక్షులు డి. హరి, ఉపాధ్యక్షులు జి. శ్రీనివాసులు, ఎన్. పాలయ్య, ప్రధాన కార్యదర్శి కె. నాగేంద్రబాబు, కార్యదర్శి పి. శ్యామ్ ప్రవీణ్, కోశాధికారి కె. శివకుమార్, కమిటీ సభ్యులు పి. రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిత్య అన్నదానం కోసం విరాళం



**కౌతాళం సెప్టెంబర్ 01 ప్రజా జ్యోతి** మంగళవారం రోజున మంత్రాలయం వాస్తవ్యులు వి. వేణుగోపాల్ శ్రీ స్వామివారి నిత్య అన్నదాన కార్యక్రమం కొరకు 1,00,116/-(ఒక లక్ష నూట పదహారు రూపాయలు మాత్రమే ) రూపాయలు విరాళంగా చెల్లించి ఉన్నారు.వారికి దేవస్థానం వారు శ్రీ స్వామివారి శేష వస్త్రములు లడ్డు ప్రసాదములు మరియు ప్రత్యేక దర్శనం కల్పించి బాండ్ పేపర్ ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఉప ప్రధాన అర్చకులు జె.మహాదేవప్ప స్వామి మరియు దేవస్థాన సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## పింఛన్‌దారులకు కూటమి ప్రభుత్వ భరోసా

### ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు



**బాపట్ల సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు సకాలంలో అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. బాపట్ల పట్టణంలోని 16వ వార్డు తాలీంఖానా సెంటర్‌లో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పింఛన్లను ప్రతి నెలా ఒకటో తేదీనే అందిస్తూ పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. బాపట్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో ముందంజలో నిలిపేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు సలగల రాజశేఖర్ బాబు, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు మందపాటి ఆంద్రెయ, గొలపల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి శీలం శ్రీనివాస్ కుమార్,పసుపులేటి శివ, జనసేన నాయకుడు అంజనేష్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు బాల నారాయణతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**ఎమ్మిగనూరు, సెప్టెంబర్ 1 (ప్రజాజ్యోతి):** ఎమ్మిగనూరు పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్‌ను జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాంటీన్‌కు వచ్చిన వారితో మాట్లాడి భోజనం రుచి, నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్యాంటీన్‌లో భోజన నాణ్యత, పరిశుభ్రతపై సిబ్బందికి తగిన సూచనలు చేశారు.

# రెడ్‌క్రాస్ సేవల్లో విశేష కృషికి రాష్ట్రస్థాయి గుర్తింపు

## కలెక్టర్ వినోద్‌కుమార్‌కు గవర్నర్ గోల్డ్ మెడల్



**బాపట్ల సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రజా సేవలో భాగంగా రెడ్‌క్రాస్ కార్యకలాపాలను జిల్లాలో విస్తృతం చేసేందుకు తీసుకున్న చర్యలు బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ వాసుదేవకు రాష్ట్రస్థాయి గుర్తింపును తెచ్చిపెట్టాయి. రెడ్‌క్రాస్ సేవల బలోపేతానికి చేసిన విశేష కృషికి గాను ఆయనకు 2025,26 సంవత్సరానికి గవర్నర్ గోల్డ్ మెడల్ లభించింది. విజయవాడలో మంగళవారం జరిగిన ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ వార్షిక సర్వసభ్య సమావేశంలో గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా కలెక్టర్ ఈ పురస్కారాన్ని అందుకున్నారు.జిల్లాలో రెడ్‌క్రాస్ సేవలను కేవలం కార్యక్రమాలకే పరిమితం చేయకుండా వాటిని ప్రజలకు మరింత చేరువ చేసేలా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారు. రెడ్‌క్రాస్‌కు ఆర్థిక వనరుల సమీకరణ, యూత్ రెడ్‌క్రాస్, జూనియర్ రెడ్‌క్రాస్ విభాగాల విస్తరణతో పాటు మండల స్థాయిలో కమిటీల ఏర్పాటు దిశగా చర్యలు చేపట్టారు. దీంతో జిల్లాలో సేవా కార్యక్రమాలకు మరింత బలం చేకూరింది. ప్రజలకు ఉపయోగపడే సేవలకు ప్రాధాన్యం రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో బ్లడ్ స్టోరేజ్ సెంటర్, ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి కేంద్రం ఏర్పాటుకు కలెక్టర్ అందించిన సహకారం కూడా సంస్థ సేవలను మరింత విస్తరించేందుకు దోహదపడింది. ముఖ్యంగా నిరుపేదలు, అవసరంలో ఉన్న వారికి మానవతా సహాయం అందేలా రెడ్‌క్రాస్ కార్యకలాపాలకు ప్రోత్సాహం అందించారు. రాష్ట్రవ్యాప్తంగా రెడ్‌క్రాస్ సేవల నిర్వహణలో బాపట్ల జిల్లా ద్వితీయ స్థానం సాధించడం కూడా ఈ సందర్భంగా ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంది. జిల్లాలో సేవా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్న రెడ్‌క్రాస్ విభాగాన్ని గవర్నర్ అభినందిస్తూ, మానవతా కార్యక్రమాలకు ఇస్తున్న ప్రాధాన్యాన్ని ప్రశంసించారు.కలెక్టర్‌కు గవర్నర్ గోల్డ్ మెడల్ దక్కడం పట్ల జిల్లా అధికారులు, రెడ్‌క్రాస్ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అభినందనలు తెలిపారు. కలెక్టర్ చొరవతో బాపట్లలో విస్తరిస్తున్న సేవా కార్యక్రమాలకు ఈ పురస్కారం మరో గుర్తింపుగా నిలిచింది.

## పనసపాడు గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం

### గ్రామ మాజీ సర్పంచ్ చీకట్ల వెంకటేష్ ఆధ్వర్యంలో



**సామర్లకోట( ప్రజా జ్యోతి)** పెద్దాపురం నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప ఆదేశాల మేరకు పనసపాడు గ్రామంలో పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా సోమవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.సెప్టెంబర్ 1వ తేదీన గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు. గ్రామ మాజీ సర్పంచ్ చీకట్ల వెంకటేష్ ఆధ్వర్యంలో బూత్ ఇన్‌చార్జ్‌లు, సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రభుత్వం అందిస్తున్న సామాజిక భద్రతా పింఛన్లు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు. పేదలు, వృద్ధులు, దివ్యాంగులు తదితర వర్గాలకు పింఛన్లు ఆర్థికంగా ఎంతో తోడ్పాటునిస్తున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, బూత్ ఇన్‌చార్జ్‌లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నందవరం మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ



**నందవరం, సెప్టెంబర్ 1 (ప్రజాజ్యోతి):** నందవరం మండలంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మాచాని సోమనాథ్, బీజేపీ కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి గురురాజ్ దేశాయ్ సచివాలయ సిబ్బందితో కలిసి అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. అనంతరం మాచాని సోమనాథ్ మండలంలోని తాగునీటి సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకుని, త్వరలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీ చేస్తున్న టిడిపి యువ నాయకుడు జెట్టి కుమార్.......



**చాగలమర్రి , సెప్టెంబర్ 01( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** మండల కేంద్రమైన చాగలమర్రిలోని 4వ ఎంపీటీసీ పరిధిలోని పోస్ట్ ఆఫీస్ వద్ద మంగళవారం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు జెట్టి కుమార్, సచివాలయ సిబ్బంది పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెట్టి కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల్లో చిరస్మరణీయుడుగా నిలిచాడన్నారు. కూటమి ప్రభుత్వంలో అత్యధిక స్థాయిలో పెన్షన్ పెంచి దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింద న్నారు. పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భద్రతపై జిల్లా పోలీసుల ప్రత్యేక దృష్టి

### జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు



**బాపట్ల సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**విద్యార్థులు నేరాల బారిన పడకుండా ముందస్తు అవగాహన కల్పించడంపై బాపట్ల జిల్లా పోలీసులు దృష్టి సారించారు. జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లాలోని పలు పాఠశాలలు, కళాశాలల్లో పోలీస్ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ప్రధానంగా మహిళా భద్రత, శక్తి యాప్, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, రోడ్డు భద్రత అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అత్యవసర సమయంలో శక్తి యాప్ ద్వారా పోలీసుల సహాయం పొందే విధానాన్ని వివరించారు. సోషల్ మీడియాలో అపరిచితుల నుంచి వచ్చే లింకులు, సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఓటీపీ, పాస్‌వర్డ్‌లు, వ్యక్తిగత వివరాలను ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలని, చెడు వ్యసనాలకు లోనుకాకుండా చదువు, లక్ష్యాలపై దృష్టి పెట్టాలని పోలీసులు సూచించారు. రహదారి భద్రతలో భాగంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ ప్రాణాలను కాపాడుతుందనే సందేశాన్ని శిరోరక్ష. ప్రాణరక్ష కార్యక్రమం ద్వారా వివరించారు.సైబర్ మోసాలకు గురైన వారు వెంటనే 1930, అత్యవసర పోలీస్ సహాయం కోసం 112కు సమాచారం ఇవ్వాలని సూచించారు. నేరాలపై అప్రమత్తంగా ఉండటంతో పాటు, తమ చుట్టూ ఉన్నవారికి కూడా అవగాహన కల్పిస్తూ బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని పోలీసులు విద్యార్థులకు సూచించారు.

## డ్రగ్స్‌కు దూరంగా యువత అవగాహనకు విస్తృత కార్యాచరణ



**విజయనగరం సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** యువత మాదకద్రవ్యాల వైపు ఆకర్షితులు కాకుండా సామాజిక స్థాయిలో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని విజయనగరం జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్ ఐపీఎస్ అన్నారు. డ్రగ్స్ నియంత్రణలో పోలీసులతో కలిసి పనిచేసేందుకు వైద్యులు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర కమ్యూనిటీ రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 'డ్రగ్స్‌కు నో చెప్పండి' పోస్టర్‌ను మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల వల్ల యువత భవిష్యత్తు దెబ్బతినకుండా పాఠశాల, కళాశాల స్థాయి నుంచే అవగాహన కార్యక్రమాలను విస్తృతం చేయాలని సూచించారు.డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలను విద్యార్థులు, యువతకు వివరించేందుకు విద్యాసంస్థల్లో సదస్సులు నిర్వహించడంతో పాటు పట్టణాల్లో అవగాహన ర్యాలీలు చేపట్టనున్నట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ ప్రజలకు చేరువగా కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు. యువతలో సామాజిక బాధ్యతను పెంపొందించడంతో పాటు సురక్షిత ప్రయాణంపై కూడా అవగాహన కల్పించాలని ఎస్పీ సూచించారు. ఇందులో భాగంగా 'సురక్షిత ప్రయాణానికి.. హెల్మెట్ ధరించాలి' అనే సందేశంతో కార్యక్రమాలు చేపట్టేందుకు సంఘం ప్రతినిధులు అంగీకరించారు. కార్యక్రమంలో సంఘం జోనల్ అధ్యక్షుడు జంగం జోషి, కార్యదర్శి గెద్ద చిరంజీవి, సలహాదారు కోన ప్రకాష్, జిల్లా అధ్యక్షుడు కోట్ల పైడిరాజు, కార్యదర్శి కర్రి సత్యనారాయణ, కోశాధికారి గుప్తా, సిటీ ఇన్‌చార్జి సీతారాం, మహిళా అధ్యక్షురాలు భవానీ ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వ్యతిరేకతే మాకు అనుకూల వాతావరణం!..





### పల్లెల్లో,పట్టణాల్లో వై.ఎస్.ఆర్,పార్టీ బలంగానే ఉంది!..
### స్థానికఎన్నికలపోరులో చరిత్ర తిరగ రాస్తాం!..
### మాజీ శాసనసభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మి!..

**వి.ఆర్.పురం, సెప్టెంబర్1 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** ప్రభుత్వ వ్యతిరేకతే వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీకి, అనుకూల వాతావరణం ఏర్పడుతుందని, మాజీ శాసన సభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మి, స్పష్టం చేశారు. మంగళవారం, వరరామచంద్రాపురం, మండలం పెద్దమట్టపల్లి, పంచాయతీలో వై.కా.పా.మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు,అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ శాసన సభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మి, మాట్లాడుతూ, ప్రజా సమస్యలను, గాలికి వదిలేసి పబ్బంగడుపుతున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఏఒక్కటీ అమలు చేయలేదని పైగా మాటలతో మాయ చేస్తున్నారని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వ వ్యతిరేకతే రానున్న రోజుల్లో వైఎస్ఆర్, కాంగ్రెస్ పార్టీ, అభ్యర్థులు గెలుపుకు దోహాధ పడుతుందని పేర్కొన్నారు. స్థానిక ఎన్నికలు ఎప్పుడువచ్చినా కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, ఈ రెండున్నర ఏళ్లపాలనలో కూటమి ప్రభుత్వం చేసింది ఏమీలేదని ఎద్దేవా చేశారు. ప్రజలకుఇచ్చిన హామీలను గాలికి వదిలి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు లక్ష్యంగా తప్పుడుకేసులు పెట్టడం జరుగుతుందని,ఇది నిజం కాధాని, ప్రశ్నించారు. ప్రస్తుత ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేఖవిధానాలే రానున్న రోజుల్లో వైఎస్ఆర్సిపి అభ్యర్థులు గెలుపుకు కారణం ఔతుందని సూచించారు. వై.కా.పా, పార్టీకి కార్యకర్తలే బలమని అన్నారు.గ్రామాల్లోపార్టీ బలంగా ఉందని ఎవరు ఎన్ని జిమ్మిక్కులు చేసినా అంతిమ విజయం, వై.ఎస్.ఆర్, పార్టీదేనని ఘంటాపథంగా చెప్పారు. ఏజెన్సీలోనే కాదు పల్లెల్లో, పట్టణాల్లో కూటమి పరిస్థితి అర్థం అయిందని, ఇక కూటమికి పతనం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు ఓఎస్ మండల ప్రెసిడెంట్లు జిల్లాఅధికార ప్రతినిధి వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రతిమట్టపల్లి పంచాయతీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ్ ఇంజనీరింగ్ కళాశాలలో 'ఏఐ ఇన్నోవేషన్ హబ్' ప్రారంభం




**గొల్లప్రోలు మండలం (ప్రజా జ్యోతి)** ఇంజనిరింగ్ కళాశాలలో కృత్రిమ మేధస్సు ఏఐ రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు గొల్లప్రోలు మండలంలో చేబ్రోలు ఆదర్శ్ ఇంజనిరింగ్ కళాశాల మరో ముందడుగు వేసింది. కళాశాలలో అత్యాధునిక ఏఐ ఇన్నోవేషన్ హబ్‌ను చైర్మన్ బుర్రా అనుబాబు మంగళవారం ప్రారంభించారు.భవిష్యత్‌లో ఏఐ ఆధారిత సాంకేతికతలకు పెరగనున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు నూతన సాంకేతిక నైపుణ్యాలను అందించడమే ఈ హబ్ లక్ష్యమని చైర్మన్ తెలిపారు. విద్యార్థులకు ఏఐ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలపై ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు పేర్కొన్నారు.కాగ్నిటో ఇన్‌సైట్స్ ఆధ్వర్యంలో ఏఐ హబ్ కార్యకలాపాలు కొనసాగనున్నాయి. సంస్థ సీఈఓ వి. అనిత, సీటీఓ డాక్టర్ యల్లా వెంకట్, డైరెక్టర్ డాక్టర్ సూరిబాబు ఆధ్వర్యంలో శిక్షణ, పరిశోధన, ఇన్నోవేషన్ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఏఐ హబ్ ద్వారా విద్యార్థుల్లో పరిశోధనాత్మక దృక్పథం, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలు పెంపొందడంతో పాటు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన ప్రాక్టికల్ పరిజ్ఞానం అందుతుందని బుర్రా అనుబాబు తెలిపారు. సాంకేతిక రంగంలో వేగంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు కళాశాల నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవీఎన్ రాజశేఖర్, కళాశాల యాజమాన్యం, టీపీఓ ప్రేమ్ బోస్కో, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేషనల్ క్రైమ్ కంట్రోల్ బోర్డు ఏపీ రాష్ట్ర డైరెక్టర్‌గా గిరి యాదవ్ ఎంపిక



**డోన్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 1** నేషనల్ క్రైమ్ కంట్రోల్ బోర్డు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ గాకర్నూలు జిల్లా జోనల్ కన్వీనర్,గిరి యాదవ్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు ఆంధ్రప్రదేశ్ డోన్,జర్నలిస్టుల పరిరక్షణ సమితి నాయకులు అభినందనలు తెలిపారు. గిరి యాదవ్‌కు కీలక బాధ్యతలు అప్పగించడం పట్ల ఆప్జేపీఎస్ రాష్ట్రఅధ్యక్షులు ముత్యాల శివరామయ్య ఆచారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జానా విజయ్ కుమార్, ట్రెజరర్ జయకర్, సహాయ కార్యదర్శి ప్రసాద్ యాదవ్, రాష్ట్ర కమిటీ సభ్యులు యాగంటి, రంగన్న, డోన్ నియోజకవర్గం కోశాధికారి కున్నూరు శ్రీనివాసులు యాదవ్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేషనల్ క్రైమ్ కంట్రోల్ బోర్డు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్‌గా ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల పరిరక్షణ సమితి కర్నూలు జిల్లా జోనల్ కన్వీనర్ గిరి యాదవ్ ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ఆయనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ సంస్థకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.గిరి యాదవ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు, సమాజానికి సేవలందించాలని నాయకులు కోరారు. ఆయన ఎంపిక పట్ల పలువురు జర్నలిస్టులు, హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా శ్రీరామ హృదయం కలశంతో శోభాయాత్ర





**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:** ఆమదాలవలస మండలం దివంజిపేట గ్రామంలో శ్రీరామ హృదయం కలశంతో మంగళవారం భక్తిశ్రద్ధలతో శోభాయాత్ర నిర్వహించారు. గ్రామంలో నూతనంగా ప్రతిష్ఠించిన ఆంజనేయ స్వామివారి ఆలయం నుంచి స్వయంభువుగా వెలసిన శ్రీ నరసింహ స్వామివారి ఆలయ ప్రాంగణం వరకు గ్రామ తిరువీధి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భజనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు.శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామివారి 70వ తిరునక్షత్రం సందర్భంగా శ్రీకాకుళం వికాస తరంగిణి శాఖ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో శ్రీరామ హృదయం కలశ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా దివంజిపేటలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.శ్రీరామచంద్రుడి ఆదర్శాలను ప్రతి ఒక్కరూ జీవితంలో పాటించాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.మానవీయ విలువలను పెంపొందించుకోవడంతో పాటు కుటుంబం, గ్రామం ఔన్నత్యం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. స్నేహం, సౌభ్రాతృత్వం, ఆప్యాయత, అనురాగాలతో అందరూ కలిసి మెలిసి జీవించే విధానాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంబళ్ల గోవిందరావు, అంబళ్ల కోటేశ్వరరావు, జోగి శ్రీనివాసరావు, జోగి మన్మధరావు, జోగి వెంకటరమణతో పాటు గ్రామ భజన భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడలో ఘనంగా హరిసాయి రెడ్డి, లక్ష్మిల వివాహ వేడుక హాజరై ఆశీర్వదించిన ఎమ్మెల్యే వనమాడి కొండబాబు





**కాకినాడ (ప్రజా జ్యోతి) ప్రతినిధి.బోర శివారెడ్డి.**ధకాకినాడ నగరంలో ఓ ప్రముఖ కుటుంబానికి చెందిన వివాహ వేడుక అత్యంత వైభవంగా జరిగింది. బంగారమ్మ దివ్య ఆశీస్సులతో... శ్రీ జీల సత్యరాజు, చిన్నయ్యమ్మ (స్వర్గస్థులు) కుమారుడైన శ్రీ జీల సత్యనారాయణరెడ్డి, అదిలక్ష్మి దంపతుల ప్రియపుత్రుడు చి. హరిసాయి రెడ్డి మ్యారేజ్ రిసెప్షన్ కాకినాడ నగరంలోని కల్పన సెంటర్, సినిమా రోడ్‌లో ఉన్న సూర్య కళామందిర్ కళ్యాణమండపంలో కన్నులపండువగా నిర్వహించారు. వరుడు చి. హరిసాయి రెడ్డి, వధువు చి.లక్ష్మిల నూతన దాంపత్య వేడుకకు నగరంలోని పలువురు ప్రముఖులు, బంధుమిత్రులు తరలివచ్చారు. కళ్యాణమండపానికి చేరుకున్న అతిథులకు జీల సత్యనారాయణరెడ్డి కుటుంబ సభ్యులు ఆత్మీయ స్వాగతం పలికారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే వనమాడి కొండబాబు:ఈ వివాహ వేడుకకు కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) ముఖ్య అతిథిగా విచ్చేశారు. కళ్యాణమండపానికి చేరుకున్న ఎమ్మెల్యేకు వరుడి తల్లిదండ్రులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే వనమాడి కొండబాబు నూతన వధూవరులైన హరిసాయి రెడ్డి, లక్ష్మిలను పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని, సమాజంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆయన ఆశీర్వదించారు.

**నోరూరించిన 15 రకాల విందు వంటకాలు --**

**సందడిగా మారిన వేడుక**

ఎమ్మెల్యే కొండబాబుతో పాటు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, వ్యాపారవేత్తలు, మరియు జీల కుటుంబ శ్రేయోభిలాషులు ఈ శుభకార్యానికి హాజరై కొత్త జంటను దీవించారు. వచ్చిన అతిథులందరికీ జీల సత్యనారాయణరెడ్డి, అదిలక్ష్మి దంపతులు అత్యంత మర్యాదపూర్వకంగా సుమారు 10 నుండి 15 రకాల నోరూరించే సాంప్రదాయ, ఆధునిక ఐటమ్స్‌తో రాజభోగం లాంటి విందు భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ విందు భోజనం వచ్చిన అతిథులను ఎంతగానో ఆకట్టుకుంది. సూర్య కళామందిర్ కళ్యాణమండపం అంతా బంధుమిత్రుల కోలాహలంతో, నూతన వధూవరుల నవ్వులతో ఎంతో సందడిగా కనిపించింది.

# పోలవరం ఎడమ కాలువ జలహారతి సభ ఏర్పాట్ల పరిశీలన

- సెప్టెంబర్ 2న పాయకరావుపేటలో ప్రతిష్టాత్మక కార్యక్రమంఉత్తరాంధ్ర రైతాంగానికి కొత్త భరోసా
- మంత్రులు ,ఎంపీ లతో కలిసి ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే కూన రవికుమార్
- పోలవరం ఎడమ కాలువ ద్వారా అందుబాటులోకి సాగునీరు
- ఇది ఉత్తరాంధ్ర చరిత్రలో ఒక చారిత్రాత్మక పరిణామం : ఎమ్మెల్యే రవికుమార్







**పాయకరావుపేట, ప్రజా జ్యోతి న్యూస్ :**పోలవరం ఎడమ కాలువ ద్వారా గోదావరి జలాలు ఉత్తరాంధ్రకు చేరనున్న నేపథ్యంలో సెప్టెంబర్ 2న పాయకరావుపేట మండలం పాదాలవాని లక్ష్మీపురం గ్రామం వద్ద మార్కెట్ యార్డు సమీపంలో నిర్వహించనున్న జలహారతి కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ పరిశీలించారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో కలిసి సభా క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.రాష్ట్ర హోంమంత్రి అనిత, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, విప్ బెందాళం అశోక్ తదితరులతో కలిసి ఎమ్మెల్యే కూన రవికుమార్ ఏర్పాట్లను సమీక్షించారు.

**ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు :**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా పోలవరం ఎడమ కాలువ ద్వారా గోదావరి జలాలు ఉత్తరాంధ్రకు చేరనున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ అధికారులను ఆదేశించారు. భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున సభా ప్రాంగణం, పార్కింగ్, తాగునీరు, విద్యుత్, రాకపోకలు, భద్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత అధికారులతో మాట్లాడి కార్యక్రమ నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.

**ఉత్తరాంధ్ర రైతాంగానికి కొత్త భరోసా :**

ఎన్నో ఏళ్లుగా గోదావరి జలాల కోసం ఎదురుచూస్తున్న ఉత్తరాంధ్ర రైతాంగానికి పోలవరం ఎడమ కాలువ ద్వారా నీరు అందుబాటులోకి రావడం చారిత్రాత్మక పరిణామమని ఈ సందర్భంగా రవికుమార్ పేర్కొన్నారు. ఈ జలహారతి కార్యక్రమం ఉత్తరాంధ్ర ప్రాంతంలో సాగు, తాగునీటి అవసరాలకు కొత్త భరోసాను కల్పించడంతో పాటు రైతుల భవిష్యత్తుకు మరింత భరోసా ఇస్తుందని అన్నారు. గోదావరి జలాలతో ఉత్తరాంధ్ర సస్యశ్యామలం కావాలనే ఎన్నో ఏళ్ల కల సాకారం దిశగా ఈ కార్యక్రమం కీలక అడుగుగా నిలుస్తుందని తెలిపారు.

# తూరంగి జడ్పీహెచ్ హైస్కూల్‌లో బేటి బచావో బేటి పడావో అవగాహన కార్యక్రమం





**తూరంగి (ప్రజా జ్యోతి)**జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్. లక్ష్మి ఆదేశాల మేరకు, జిల్లా బాలల పరిరక్షణ అధికారి వెంకట్రావు ఆధ్వర్యంలో, పాఠశాల ప్రధానోపాధ్యాయుల గిరిబాబు అధ్యక్షతన తూరంగి జడ్పీహెచ్ హైస్కూల్‌లో విద్యార్థినీ విద్యార్థులకు బేటి బచావో – – బేటి పడావో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్ చినబాబు మాట్లాడుతూ, 18 సంవత్సరాలు నిండకముందు బాలికలకు, 21 సంవత్సరాలు నిండకముందు బాలురకు వివాహం చేస్తే అది బాల్య వివాహంగా పరిగణించబడుతుందని తెలిపారు. బాల్య వివాహాలను ప్రోత్సహించే, నిర్వహించే లేదా అందులో పాల్గొనే వారికి చట్టపరమైన శిక్షలు ఉంటాయని, విద్యార్థినీ విద్యార్థులు బాల్య వివాహాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అటువంటి బాల్య వివాహాలు జరిగితే 1098 చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ కి సమాచారం అందించాలి అని, అలాగే ఫోక్సో చట్టం పై మరియు గుడ్ టచ్ బెడ్ టచ్ పై వివరించండశీ జరిగింది.చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్ 1098 సిబ్బంది దీ లక్ష్మి మాట్లాడుతూ, బాలబాలికలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు సమాచారం అందించాలని సూచించారు. విద్యార్థులు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగి, భారతదేశాన్ని బాల్య వివాహ రహిత దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాకినాడ మండల ప్యానల్ అడ్వకేట్లు ఏసుబాబు, బషీర్ మాట్లాడుతూ, బాలబాలికలకు సంబంధించిన న్యాయపరమైన సమస్యలు లేదా సందేహాలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే, ఉచిత న్యాయ సేవల ద్వారా అవసరమైన న్యాయ సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్‌లైన్ సిబ్బంది నరేష్, మాణికుమారి పారా లీగల్ వాలంటీర్లు, అబ్దుల్ మిల్లికార్జున ప్యానల్ అడ్వకేట్లు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయి నులు మరియు విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సోములగూడూరులో ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమంలో టిడిపి నాయకులు



**నందవరం, సెప్టెంబర్ 1 (ప్రజాజ్యోతి):** నందవరం మండలం సోములగూడూరు గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు "ఇంటింటా తెలుగుదేశం" కార్యక్రమంతో పాటు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేసిన మండల అధ్యక్షులు ఖాసింవలి, వెంకట్రామిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కురవ మల్లయ్య.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రతి ఇంటిని సందర్శించి ప్రజల సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అనంతరం అర్హులైన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమ లో మాజీ మార్కెట్ డైరెక్టర్ రామకృష్ణారెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీ చేస్తున్న టిడిపి సీనియర్ నాయకుడు సయ్యద్ బషీర్.........





**చాగలమర్రి , సెప్టెంబర్ 01( ప్రజాజ్యోతి న్యూస్) ;** మండల కేంద్రమైన చాగలమర్రిలోని పలు చోట్ల మంగళవారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు సయ్యద్ బషీర్, సచివాలయ సిబ్బంది పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సయ్యద్ బషీర్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల్లో చిరస్మరణీయుడుగా నిలిచాడన్నారు. కూటమి ప్రభుత్వంలో అత్యధిక స్థాయిలో పెన్షన్ పెంచి దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందన్నారు. పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సక్రమంగా లేకపోయినా కూడా అవ్వ తాతల కళ్ళల్లో ఆనందమే చంద్రబాబునాయుడు ధ్యేయం


**గాజుల ఖాదర్బాషా**

**తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు.**





**రాయచోటి సెప్టెంబర్ 01 ప్రజా జ్యోతి** అవ్వ తాతల ఆనందమే చంద్రబాబు నాయుడు ధ్యేయమని గాజుల ఖాదర్ భాష పేర్కొన్నారు. మంగళవారం నాడు ముఖ్యమంత్రివర్యులు నారాచంద్రబాబు నాయుడు మరియు ఐటి విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ బాబు ఆదేశాలతో మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రిగారి తమ్ముడు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి సూచన మేరకు గాజుల ఖాదర్ బాషా సచివాలయ సిబ్బందితో కలిసి వీరభద్ర స్వామి దేవాలయం వీధి నందు నా దా న వీధి నందు ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక పరిస్థితులు సక్రమంగా లేకపోయినా గత ప్రభుత్వంలో రాష్ట్రాన్ని వైయస్ జగన్మోహన్ రెడ్డి అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా మార్చారని ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా ప్రతినెల 1వ తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్లు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు కి ఒక్కరికే దక్కుతుందని తెలిపారు ఒకటవ తేదీ ఆదివారం వస్తే లేదా ఏదైనా సెలవు దినం వస్తే ఒకటవ తేదీ ముందుగానే పెన్షన్లు అందించడం చరిత్రలో ఎక్కడ కూడా ఏ ప్రభుత్వం కూడా చేయలేదని తెలిపారు.వృద్ధులు వితంతువులు, వికలాంగులు వారు సంతోషంగా ఉండాలి అని ఎన్ని అడ్డంకులు వచ్చినా కూడా అన్ని అతిక్రమిస్తూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందివ్వడం జరుగుతుందని తెలిపారు 18 రకాల పెన్షన్లు ఇస్తున్న ఏకైక ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే ఆ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక్కరే అని తెలిపారు చంద్రబాబు నాయుడు పరిపాలనలో రాష్ట్రంలో ప్రతి ఒక్కరు హాయిగా సంతోషంగా బ్రతుకుతున్నారని ఎక్కడ కూడా అవినీతి అక్రమాలకు తావు ఇవ్వకుండా ప్రజా రంజకమైన పరిపాలనను కూటమి ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు ఇచ్చిన మాట ప్రకారంగా తల్లికి వందనం ఉచిత బస్సు ప్రయాణం దీపం పథకం కింద ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఆటో వారికి సంవత్సరానికి 15000 చేనేత వర్గానికి నేతన్నలకు 200 యూనిట్లు ఉచితమైన విద్యుత్తు మరమగ్గాలు అల్లేవారికి ఉచితంగా 500 యూనిట్లు విద్యుత్తు అందిస్తున్న ఘనత కూడా చంద్రబాబు నాయుడు గారికి దక్కుతుందని తెలిపారు.






## రష్మిక నుంచి బ్యాక్ టూ బ్యాక్ సినిమాలు.. మైసా రిలీజ్ డేట్ ప్రకటించిన మేకర్స్

నేషనల్ క్రష్ రష్మిక మందన్న ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉంది. ఇప్పటికే విభిన్నమైన కథలు, పాత్రలను ఎంచుకుంటూ పాన్ ఇండియా స్థాయిలో తన మార్కెట్‌ను మరింత పెంచుకుంటున్న ఈ భామ.. ఇప్పుడు మరో ఆసక్తికరమైన సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. రష్మిక ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న పాన్ ఇండియా మూవీ 'మైసా' విడుదల తేదీ ఖరారైంది. 'మైసా' చిత్రాన్ని 2026 నవంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా రష్మిక చేతిలో ఈటె పట్టుకుని, అత్యంత పవర్‌ఫుల్ లుక్‌లో కనిపించే ఇంటెన్స్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది. ఇప్పటివరకు గ్లామర్, లవ్, ఫ్యామిలీ, కామెడీ వంటి విభిన్న పాత్రల్లో కనిపించిన రష్మిక.. 'మైసా'లో మాత్రం పూర్తిగా భిన్నమైన అవతార్‌లో కనిపించనుంది. ఇందులో ఆమె గోండ్ గిరిజన మహిళ, తిరుగుబాటుదారిణి పాత్రలో నటిస్తున్నట్లు సమాచారం. పాత్ర కోసం రష్మిక తన లుక్, బాడీ లాంగ్వేజ్‌లోనూ భారీ మార్పులు తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. 'మైసా' కథ గిరిజన ప్రాంతాల నేపథ్యంలో సాగుతుందని తెలుస్తోంది. అక్కడి ప్రజల జీవన విధానం, వారి నమ్మకాలు, సమస్యలు, పోరాటం వంటి అంశాలను కథలో చూపించనున్నట్లు సమాచారం. ముఖ్యంగా రష్మిక పాత్ర చుట్టూనే కథనం ఎక్కువగా నడుస్తుందని టాక్. ఈ సినిమాలో రష్మిక ఇప్పటివరకు చేయని యాక్షన్ షేడ్స్‌తో కూడిన పాత్రలో కనిపించనుంది. చేతిలో ఈటె పట్టుకుని కనిపిస్తున్న పోస్టర్ చూస్తే.. సినిమాలో ఆమె పాత్ర ఎంత పవర్‌ఫుల్‌గా ఉండబోతోందో అర్థమవుతోంది. ఈ సినిమా కోసం రష్మిక అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'మైసా'తో రవీంద్ర పుల్లె దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ కొనసాగుతోంది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని అనిల్, అజయ్ సయ్యపురెడ్డి, శ్రీకాంత్ సాతి కలిసి అన్‌ఫార్ములా ఫిల్మ్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు.ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నారు. తారక్ పొన్నప్ప కీలక పాత్రలో నటిస్తున్నారు. కథకు తగ్గట్టుగా భారీ యాక్షన్ సన్నివేశాలు, గిరిజన నేపథ్యాన్ని ప్రతిబింబించే విజువల్స్‌కు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలుస్తోంది.ఇదిలా ఉంటే రష్మికకు 2026 చివరి రెండు నెలలు మరింత ప్రత్యేకంగా మారనున్నాయి. ఇప్పటికే విజయ్ దేవరకొండతో కలిసి నటిస్తున్న 'రణబలి' చిత్రం అక్టోబర్ 16న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆ తర్వాత కేవలం 42 రోజుల వ్యవధిలోనే 'మైసా' నవంబర్ 27న విడుదల కానుంది.

## 'కల్కి2'పై బిగ్ అప్‌డేట్..!





దుల్కర్ సల్మాన్ హీరోగా తెరకెక్కిన  పాన్ ఇండియా యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఐయామ్ ది గేమ్'.   ఈ చిత్రం సెప్టెంబర్ 3న ప్రేక్షకుల ముందుకు రానుంది. వేఫెరర్ ఫిలిమ్స్ సమర్పణలో నహాస్ హిదాయత్ దర్శకత్వంలో దుల్కర్ సల్మాన్, జోమ్ వర్గీస్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్‌లోని పార్క్ హయత్ హోటల్‌లో సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వచ్చిన నాగ్ అశ్విన్ మాట్లాడుతూ 'కల్కి2'కి సంబంధించిన అప్‌డేట్‌ను పంచుకున్నారు. ఇప్పుడీ వీడియో వైరల్ అవుతోంది.


'ఇప్పటివరకు పది రోజుల షూటింగ్ చేశాం. ఇంకా చాలా చేయాల్సి ఉంది. ప్రభాస్‌కు సమయం దొరకపోవడంతో లేట్ అవుతుంది. అతనికి సమయం దొరికాక పెద్ద షెడ్యూల్ ప్లాన్ చేస్తాం' అని వెల్లడించారు.

2024లో విడుదలై..

కాగా ప్రభాస్ – నాగ్ అశ్విన్ కాంబోలో వచ్చిన బ్లాక్‌బస్టర్ హిట్ 'కల్కి 2898 ఏడీ'. 2024 జూన్ 27న విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద రూ.1100 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. ఈ చిత్రంలో అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దిశాపటానీ, దీపికా పదుకొణె కీలక పాత్రల్లో నటించారు. ఇప్పుడు 'కల్కి2' కోసం అభిమానులు ఎదురు చూస్తున్నారు.  ఈ తరహాలో 'కల్కి2'కి సంబంధించిన అప్‌డేట్ అభిమానుల్లో ఉత్సాహన్ని నింపుతోంది.

## దుల్కర్ సల్మాన్ 'ఐయామ్ గేమ్'కు లెంగ్తీ రన్ టైం..!

దుల్కర్ సల్మాన్ నటిస్తోన్న యాక్షన్ థ్రిల్లర్ ఐయామ్ గేమ్. నిహాస్ హిధయత్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ ముందుగా అనుకున్న షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 20న విడుదల కావాల్సింది. కానీ పలు కారణాల వల్ల సెప్టెంబర్ 3 ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఒకేసారి పలు ప్రధాన భాషల్లో విడుదల కానుంది. ఐయామ్ గేమ్ సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు క్లీన్ యూ/ఏ 16ం సర్టిఫికెట్ జారీ చేసింది. ఈ చిత్రానికి రన్ టైం 173 నిమిషాలు (2 గంటల 57 నిమిషాలు). రన్ టైం ఎక్కువ కావడం కారణంగా ఆడియెన్స్‌ను ఎంగేజ్ చేయాలంటే స్టోరీ, స్క్రీన్ ప్లే చాలా కీలకం. మరి డైరెక్టర్ లెంగ్తీ రన్ టైం సినిమా చూసేలా ప్రేక్షకులను ఎలా కుర్చీలకు కట్టిపడేస్తాడో చూడాలి. ఈ చిత్రంలో కయాదు లోహార్, ఆంటోనీ వర్గీస్, మిస్కిన్, కథిర్, సంయుక్తా విశ్వనాథన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.





## 'ఇరుముడి'తో రవితేజ.. 'మారెమ్మ'తో తమ్ముడి కొడుకు

'ఇరుముడి' హిట్ కొట్టిన రవితేజ మంచి జోష్‌లో ఉన్నాడు. ఇప్పుడు ఇతడి ఇంటి నుంచి మరో హీరో రాబోతున్నాడు. రవితేజ తమ్ముడు రఘు కొడుకు మాధవ్ ప్రధాన పాత్ర చేసిన 'మారెమ్మ' విడుదలకు సిద్ధమైంది. వచ్చే శుక్రవారం(సెప్టెంబరు 10) ఈ మూవీ థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ క్రమంలోనే తాజాగా ట్రైలర్ వదిలారు. ఇది ఆకట్టుకునేలా ఉంది. గతంలో 'లవ్ యూ ఇడియట్' అనే మూవీలో మాధవ్ హీరోగా పరిచయమయ్యాడు. కానీ ఇదొచ్చిందా లేదా అనే సంగతి జనాలకు పెద్దగా తెలీదు. తర్వాత విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే 'మారెమ్మ' ఒప్పుకొన్నాడు. ఏడాది క్రితం దీని గురించి ప్రకటన వచ్చింది. కొన్నిరోజుల క్రితం మూవీ రిలీజ్ డేట్ ప్రకటించారు. ఇప్పుడు ట్రైలర్ విడుదల చేశారు. మారెమ్మ అనే గ్రామ దేవత, ఈ దేవి కోసం పెంచే ఓ దున్నపోతు. దాన్ని కాపాలా కాసే ఓ కాపరి. ఊరిలో జరిగే కొన్ని అరిష్టాలు. ఇలా ట్రైలర్ సాగింది. తెలంగాణలోని ఓ పల్లె నేపథ్యంగా మూవీ ఉండనుంది. ఇందులో మాధవ్ సరసన దీపా బాలు హీరోయిన్‌గా చేసింది. మంచాల నాగరాజు దర్శకుడు. ఈ సినిమాతోనైనా మాధవ్ హీరోగా సక్సెస్ అందుకుంటాడేమో చూడాలి?

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,